

# ఎల్లో సింగం

YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 257 | పేజీలు 12 | వెల 4/- | శనివారం 6 సెప్టెంబర్ 2025


## ఈజ్ ఆఫ్ జస్టిస్




- ప్రజలకు చేరువవుతున్న న్యాయం
- విశాఖలో ఏడీఆర్ ఎకో సిస్టమ్‌కు శ్రీకారం
- సత్వర న్యాయానికి మీడియేషన్ మార్గం
- ఆధునిక టెక్నాలజీతో న్యాయ సేవలు చేరువ
- పురాణాల నుంచే ప్రత్యామ్నాయ న్యాయ భావనలు
- పౌరులకు న్యాయం ఓ గౌరవంగా మారాలి
- వినూత్న న్యాయ విధానాలకు విశాఖ కేంద్రం
- నూతన వ్యవస్థలు - వేగవంతమైన న్యాయం
- సాంకేతికత తోడై న్యాయ వ్యవస్థలో సంస్కరణలు
- ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు హాజరైన సీఎం చంద్రబాబు

## తురకపాలెం హెల్త్ ఎమర్జెన్సీ



- ❑ సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష
- ❑ శని, ఆది వారాల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు జరిపించండి
- ❑ ప్రతి ఒక్కరికి పూర్తి వైద్య పరీక్షలు
- ❑ మెలియోయిడోసిస్ అనుమానం.. 72 గంటల్లో రిపోర్టులు
- ❑ కేంద్ర వైద్య బృందాల సహాయం తీసుకోండి: సీఎం ఆదేశం
- ❑ సురక్షిత నీరు, పరిశుభ్ర వాతావరణం తప్పనిసరి
- ❑ కొత్త కేసులు నమోదు కాకుండా పూర్తిస్థాయి చర్యలు




# గురువుల గౌరవమే మా గమ్యం

### నేనూ నిత్యం విద్యార్థినే: సీఎం

- టీచర్ల బాధ్యత నాది... విద్యార్థుల బాధ్యత మీది
- విద్యార్థుల భవిష్యత్తు... టీచర్ల చేతుల్లోనే
- భవిష్యత్తు.. బడి నుంచి మొదలవుతుంది!
- పాఠాలకన్నా పెద్ద మార్గదర్శనం... టీచర్లే!
- విద్యకు విలువ... గురువుకు గౌరవం!
- టెక్నాలజీతో విద్యలో మార్పు
- డీఎస్సీతో నోటిఫికేషన్‌కు న్యాయం
- నో బ్యాగ్ డే, కౌన్సిలింగ్ బదిలీలతో సంస్కరణలు
- రాష్ట్రం నెంబర్-1గా ఉండాలి... టీచర్లు సహకరించాలి
- 175 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సీఎం చేతుల మీదుగా అవార్డులు

*“విద్యార్థుల విజయం వెనుక మౌలిక బలం ఉపాధ్యాయుల్లోనే ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురుపూజోత్సవ వేడుకలో ఉత్సాహపూర్వకంగా పేర్కొన్నారు. తాను ఎప్పుడూ నిత్య విద్యార్థినేనని, ఉపాధ్యాయులకు ఉన్నతమైన గౌరవం ఆయనకు జీవిత పాఠమన్నారు. టెక్నాలజీని అవగాహన చేసుకొని, మారుతున్న శిక్షణ విధానాలతో సమకాలీన సవాళ్లను ఎదుర్కోవడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. 175 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. డీఎస్సీ నియామకాల నుంచి నో-బ్యాగ్ డే వరకు పలు సంస్కరణలతో ఉపాధ్యాయుల ఆత్మగౌరవం నిలబెట్టడం ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. రాష్ట్రం నెంబర్ వన్‌గా ఎదగాలంటే టీచర్ల సహకారం మరియు సమగ్ర భాగస్వామ్యం అవసరమని గుర్తు చేస్తూ, విద్యా రంగంలో ప్రతీ మార్పు టీచర్ల చేతుల్లోనే సాధ్యమని ప్రధానమంత్రి నమ్మకాన్ని వ్యక్తం చేశారు.”*

### పెట్టుబడుల పట్ల పట్టుదల..

# ప్రధాని మోదీతో లోకేష్ భేటీ

- సెమీ కండక్టర్ యూనిట్‌కు కృతజ్ఞతలు
- ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలకు మద్దతు కోరింది
- విద్యలో సంస్కరణలకు కేంద్ర సహకారం అభ్యర్థన
- వికసిత్ భారత్ 2047లో ఏపీ భాగస్వామ్యం
- యోగాంధ్ర బుక్‌ను ప్రధానికి బహుకరణ



**ఢిల్లీ, సెప్టెంబర్ 5(ఎల్లో సింగం):**

ప్రధాని నరేంద్ర మోదీతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నాం, ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు మీ సహకారం, మార్గదర్శనం కావాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా మీ సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం, మీ నేతృత్వంలో వికసిత్ భారత్ - 2047లో భాగస్వాములం అవుతామని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న ప్రధానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను మంత్రి లోకేష్ వివరించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ... రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్ ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేష్ బహుకరించారు.




# గురువుల గౌరవమే మా గమ్యం

## - నేనూ నిత్యం విద్యార్థినే: సీఎం

- **టీచర్ల బాధ్యత నాది... విద్యార్థుల బాధ్యత మీది: సీఎం**
- **విద్యార్థుల భవిష్యత్తు... టీచర్ల చేతుల్లోనే**
- **భవిష్యత్తు.. బడి నుంచి మొదలవుతుంది!**
- **పాఠాలకన్నా పెద్ద మార్గదర్శనం... టీచర్లే!**
- **విద్యకు విలువ... గురువుకు గౌరవం!**
- **టెక్నాలజీతో విద్యలో మార్పు**
- **డీఎస్సీతో నోటిఫికేషన్‌కు న్యాయం**
- **నో బ్యాగ్ డే, కౌన్సిలింగ్ బదిలీలతో సంస్కరణలు**
- **రాష్ట్రం నెంబర్-1గా ఉండాలి... టీచర్లు సహకరించాలి**
- **175 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సీఎం చేతుల మీదుగా అవార్డులు**

**విజయవాడ, సెప్టెంబర్ 5(ఎల్లో సింగం):** దేశంలోనే ఉత్తమ విద్యార్థులుగా మన పిల్లలను తీర్చిదిద్దాలని, కేవలం పాఠాలే కాకుండా విద్యార్థుల్లో స్ఫూర్తి నింపి, వారిలోని నైపుణ్యాన్ని ఉపాధ్యాయులు బయటకు తీయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. మన భవిష్యత్ మన చేతిలోనే ఉందన్నారు. విద్యా విధానంలో వస్తున్న మార్పులను టీచర్లు అందిపుచ్చుకొని పిల్లల్లో సృజనాత్మకత పెంచేలా విద్యాబోధన చేయాలన్నారు. ఉపాధ్యాయులకు ఇబ్బంది రాకుండా చూసే బాధ్యత తనదని, ఉద్యోగుల ఆకాంక్షలు తప్పక నెరవేరుస్తామని... అలాగే విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత టీచర్లదని సీఎం స్పష్టం చేశారు. విజయవాడ ఏ కన్వెన్షన్ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్ ఆఫ్ బెస్ట్ ప్రాక్టీసెస్ ను పరిశీలించారు. ప్రభుత్వ బడులు, కాలేజీల్లో చదువుకుంటున్న విద్యార్థులు ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు పొందేలా తీర్చిదిద్దాలని, ఇంటర్మీడియట్ నుంచే పోటీ పరీక్షలకు వారిని సన్నద్ధం చేయాలని విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు ముఖ్యమంత్రి సూచించారు.

### ఉపాధ్యాయుల రుణం తీర్చుకోలేం

నేను ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి గురుపూజోత్సవం కార్యక్రమానికి విధిగా హాజరవుతున్నానని చంద్రబాబు అన్నారు. తల్లిదండ్రుల తర్వాత మనం 'గౌరవించేది ఉపాధ్యాయులనే. చరిత్ర మరువలేని వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్... టీచర్ గా ప్రస్థానం మొదలుపెట్టి అంచెలంచెలుగా ఎదిగి దేశ రాష్ట్రపతిగా ఎంపికయ్యారని చంద్రబాబు అన్నారు. విద్య లక్ష్యం సంపాదన కాదు...విద్యా వివేకం, విమర్శనాశక్తిని అందించాలన్న సర్వేపల్లి గారి మాటలు మనకు ఆదర్శం కావాలని సూచించారు. టీచర్లను ఎప్పటికీ మర్చిపోలేమని... తనకు చిన్నతనంలో చదువు చెప్పిన భక్తవత్సలం మాస్టారు ఇంకా గుర్తున్నారని చెప్పారు ముఖ్యమంత్రి. ఆ గురువు స్ఫూర్తితోనే నిత్యం కొత్త విషయాలు నేర్చుకుంటూ... ప్రజలకు ఎలా ఉపయోగించాలనే ఆలోచన చేస్తూ ఉంటానని సీఎం వివరించారు. గతేడాది బుడమేరు వరదల కారణంగా మనం టీచర్స్ డే జరుపుకోలేకపోయామని... టీచర్స్ డే సందర్భంగా 175 మందికి ఉత్తమ ఉపాధ్యాయ





అవార్డులు ఇచ్చామని సీఎం చంద్రబాబు అన్నారు.

### పిల్లలకు ఆస్తులు కాదు..విద్యా బుద్దులు చెప్పించాలి

పిల్లలకు ఆస్తులు ఇవ్వడంకంటే మంచి చదువు చెప్పిస్తే ప్రయోజకులు అవుతారని సీఎం చంద్రబాబు అన్నారు. విద్యార్థుల భవిష్యత్ టీచర్ల చేతిలోనే ఉంటుందని... వారంతా టెక్నాలజీని అందిపుచ్చుకుని నాలెడ్జ్ పెంచుకోవాలని సూచించారు. ఐటీపై పట్టు సాధిస్తే విద్యార్థులకు ఏఐ సాయంతో ఎంతో నేర్పించే అవకాశం ఉందని వెల్లడించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిలబస్ లోనూ మార్పులు చేయాల్సిన అవసరముందని సీఎం సూచించారు. ప్రతి పాఠశాలలో ఓ సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ఏర్పాటు చేసి పాఠశాల పాత స్టూడెంట్ తో పాటు తల్లిదండ్రులను అందులో భాగస్వామ్యం చేయాలని సీఎం చెప్పారు.

### టీచర్ల ఆత్మ గౌరవం పెంచేలా విద్యా రంగంలో సంస్కరణలు

మొదట్నుంచీ తాను విద్యారంగంలో సంస్కరణలకు పాధాన్యత ఇచ్చానని, నియామకాల విషయంలో నిర్లక్ష్యం చేయలేదని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం డీఎస్సీ నియామకాలపై చేశానని చెప్పారు. ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా డీఎస్సీ నియామకాలు చేపట్టిన విద్యాశాఖను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు మెగా టీచర్స్ మీటింగ్స్ నిర్వహించామని... ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు పెట్టామని పేర్కొన్నారు. ప్రతి శనివారం నో బ్యాగ్ డే విధానం అమలు చేస్తున్నామని... ఒకప్పుడు టీచర్ల బదిలీలు జడ్పీ చైర్మన్ చేతిలో ఉండేవని... టీచర్ల గౌరవం కాపాడాలనే ఉద్దేశంతో కౌన్సిలింగ్ విధానం తీసుకొచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు తాను తొలిసారి సీఎం అయినప్పటి విషయాలను గుర్తు చేశారు.

### మహిళల ఉన్నతికి బాటలు

అలాగే మహిళలకు విద్య, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశామని చంద్రబాబు గుర్తు చేశారు. డ్వాక్రాతో మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు వేశామన్నారు. ఆర్టీసీ కండెక్టర్లుగా మహిళలను నియమించామని సీఎం చెప్పారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి కింద ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. మగవారి కంటే ఎక్కువ ఆడవారే సంపాదిస్తున్నారని.. ఇది తనకు చాలా సంతోషం కలిగిస్తోందని సీఎం చెప్పారు. తల్లికి వందనం పథకానికి రూ. 10 వేల కోట్లు వెచ్చించామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### జీఎస్టీ సంస్కరణలతో వెలుగులు

2019-24 మధ్య మన రాష్ట్రానికి విభజన కంటే ఎక్కువ నష్టం జరిగిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తెలుసుకున్న ప్రజలు ఎన్డీఏ కూటమికి అఖండ విజయం అందించారని అన్నారు. ప్రధాని మోడీ జీఎస్టీ సంస్కరణలు తెచ్చారని.. వీటి వల్ల వినియోగదారులకు భారీ వెసులుబాటు వచ్చిందని చంద్రబాబు చెప్పారు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగిందని... కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకుతీసుకెళుతున్నామని సీఎం చెప్పారు. 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ వన్ స్థానానికి మన దేశం వెళుతుందని... ప్రపంచంలో తెలుగుజాతి నెంబర్ వన్ గా ఉండాలని, మన దేశంలో ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్నదే నా కోరికని... దీనికి టీచర్లంతా సహకరించాలని చంద్రబాబు కోరారు.

### గతానికి భిన్నంగా జరిగిన టీచర్స్ డే వేడుకలు

ఈ ఏడాది టీచర్స్ డే వేడుగలు ఆద్యంతం ఆహ్లాదంగా... సరదా సంభాషణలతో సాగింది. టీచర్లను సీఎం చంద్రబాబు-మంత్రి లోకేష్ నవ్వులతో ముంచెత్తారు. తండ్రిగా చంద్రబాబు తనను ఎలా చదివించారో సభలో మంత్రి లోకేష్ ప్రస్తావించారు. తాను చదువుకునే రోజుల్లో కొన్ని అంశాల్లో వెనుకబడితే... నేడు మంత్రిగా ఉన్న నారాయణను పిలిపించి బ్రిడ్జి కోర్సుల్లో శిక్షణ ఇప్పించారని మంత్రి లోకేష్ నవ్వుతూ చెప్పారు. దీంతో సభ ఆహ్లాదంగా మారింది. ఆ తర్వాత మాట్లాడిన చంద్రబాబు కూడా లోకేష్ గురించి నవ్వుతూ ప్రస్తావించారు. లోకేష్‌కు చదువుకు చెప్పించిన ఘనత తన భార్యదేనంటూ క్రెడిట్ భువనేశ్వరికి కట్టబెట్టారు. స్టూటెండుగా తన చిన్ననాటి అనుభవాలను మంత్రి లోకేష్ పంచుకున్నారు. తనది రౌడీ బ్యాచ్, తాను బ్యాక్ బెంచ్ స్టూడెంటైనా... ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో భవిష్యత్తును తీర్చిదిద్దుకున్నానని చెప్పిన లోకేష్. ఇక టెక్నాలజీ పరంగా లోకేష్ ముందున్నా... తనతో పోటీ పడలేరంటూ సీఎం ఛలోక్తులు విసిరారు. ఇక తాను తొలిసారి సీఎం అయినప్పుడు ఐఐటీ రామయ్యతో తనకు ఎదురైన అనుభవాలు చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. రామయ్య కోచింగ్ సెంటర్ లో సీటు కోసం తాను రికమెండ్చేస్తే... ఐఐటీ రామయ్య తిరస్కరించేవారని... అయినా ఐఐటీ రామయ్యపై తనకు కోపం రాలేదని... గౌరవం పెరిగిందని చంద్రబాబు చెప్పారు. తనకు ఎకనామిక్స్ లెక్చరర్ పోస్ట్ ఆఫర్ చేస్తే రాజకీయాల్లోకి రావాలన్న కోరికతో ఆ ఉద్యోగాన్ని సున్నితంగా తిరస్కరించానని నాటి సంగతులను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.

# విద్య నా ప్రాధాన్యం.. భవిష్యత్ మీ బాధ్యత!

## గురుపూజోత్సవంలో సీఎం చంద్రబాబు ప్రసంగంలో ముఖ్యాంశాలు

- పిల్లలకు ఆస్తులు ఇవ్వడం కన్నా చదివిస్తే ఊహించనంత ఎత్తుకు ఎదుగుతారు.
- ప్రతి పాఠశాలలో ఓ సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ఏర్పాటు చేయాలి.
- పాఠశాల పాత స్టూడెంట్ తో పాటు తల్లిదండ్రులను అందులో భాగస్వామ్యం చేయండి.
- 2014-19 మధ్య రాష్ట్రం కోసం కష్టపడ్డాను.. కానీ ఆ తర్వాత రకరకాల కారణాల వల్ల ఓడిపోయాను.
- నేను రాజకీయాలపై ఫోకస్ పెట్టిన ప్రతిసారీ గెలిచాను.
- 2019-24 మధ్య కాలంలో విభజన కంటే ఎక్కువ నష్టం జరిగింది.
- 2024లో ప్రజలు మాపై నమ్మకంతో గెలిపించారు... 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది.
- ప్రజలకు మరింత మేలు కలిగేలా పని చేస్తున్నాం.
- కేంద్ర సాయంతో ఏపీని అభివృద్ధి చేస్తాం... పెట్టుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తాం.
- నా ప్రయత్నాలకు ఉపాధ్యాయుల సహకారం అవసరం... టీచర్ల చేతుల్లోనే భవిష్యత్ ఉంటుంది.
- ఏ విషయంలోనైనా కాస్తో కూస్తో నిర్లక్ష్యం చేస్తానేమో కానీ... విద్యాశాఖను మాత్రం నిర్లక్ష్యం చేయను.
- మెగా డీఎస్సీపై తొలి సంతకం పెట్టాను.. వివాదాలు లేకుండా అద్భుతంగా డీఎస్సీ నిర్వహించారు.
- విద్యా వ్యవస్థలో చాలా మార్పులు తెచ్చాను.
- ఒకప్పుడు విద్యా వ్యవస్థ జెడ్పీ ఛైర్మన్ల చేతుల్లో ఉండేది.. ట్రాన్స్‌ఫర్ల కోసం ఉపాధ్యాయులు జెడ్పీ ఛైర్మన్ల ప్రాపకం కోసం వెళ్లేవారు.
- విధిలేని పరిస్థితుల్లో టీచర్లు రాజకీయ నాయకుల చుట్టూ తిరిగేవారు.
- టీచర్లు ఆత్మగౌరవం దెబ్బతినకూడదని టీచర్ల ట్రాన్స్‌ఫర్లల్లో తొలిసారి కౌన్సిలింగ్ విధానం తెచ్చాను.
- బ్రిడ్జి స్కూళ్లు పెట్టాం... బడికిపోదాం కార్యక్రమం పెట్టాం.



- ఇప్పుడు తల్లికి వందనం ద్వారా పేద విద్యార్థులకు చదువు అందేలా చేస్తున్నాం.
- కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థలో చక్కటి సంస్కరణలు తెచ్చాం.
- రాజకీయ నేతల పేర్లను పెట్టకుండా... విద్యా వ్యవస్థను పవిత్రంగా ఉంచుతున్నారు.
- సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ వంటి పేర్లతో రాజకీయాలకతీతంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దడం శుభ పరిణామం.
- పిల్లలకు పుస్తకాల బరువు తగ్గేలా నో బ్యాగ్ డే ప్రవేశపెట్టారు.
- పిల్లలకు విద్యాబుద్దులతో పాటు... విలువలు నేర్పాలి.
- సంపదతో పాటు... విలువలు కాపాడుకోగలిగితే అన్నింటిలోనూ.. అగ్ర భాగాన ఉండగలం.
- జీతాలిస్తున్నాం కానీ... ఇంకా ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి.
- నేను ఏ పరిస్థితుల్లో సీఎం అయ్యానో మీకు తెలుసు.
- ప్రజలకు హామీలు ఇచ్చాం... నేను సీఎంగా ఉన్నప్పుడు ఉద్యోగస్తులను ఇబ్బంది పెట్టలేదు.. ఇబ్బంది రానివ్వను.
- ఉద్యోగులు, టీచర్లు ఈ ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారో... అవన్నీ రానున్న రోజుల్లో అందించే బాధ్యత తీసుకుంటాం.
- ఒకప్పుడు ఐటీ అర్థమయ్యేది కాదు... కానీ ఇప్పుడు ఐటీ రియాల్టీ.
- టీచర్లు ఐటీ నాలెడ్జ్ కూడా పెంచుకోవాలి... టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి.
- ఏఐ వంటి టూల్స్ ఉపయోగించి విద్యార్థులకు చాలా నేర్పించవచ్చు.
- క్వాంటం కంప్యూటింగ్ తెస్తున్నాం... క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం.
- మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిలబస్ లో మార్పులు చేసుకోవాలి.
- పిల్లలు టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నారు... కొన్ని విషయాల్లో నాకంటే నా మనవడు దేవాన్ష్ ఫాస్టుగా ఉంటాడు.
- అలాగే టెక్నాలజీ విషయంలో మీకంటే... పిల్లలు వేగంగా ఉంటే.. అది టీచర్లకు ఛాలెంజ్ లాంటింది.
- యువత అవసరాలను... ప్రస్తుత ట్రెండ్సును తెలుసుకుంటూ అప్డేట్ కావడం నాకు అవసరం... మీకూ  అవసరం.
- థియరీనే కాకుండా... వినూత్నమైన ఆలోచనలతో చదువు చెప్పాలి.
- టెక్నాలజీ విషయంలో నాకంటే లోకేష్ మెరుగ్గా ఉంటారు... నేను థియరిటికల్ పర్సన్.. విజన్ ఉంది.
- కంప్యూటర్ సైన్స్ బ్యాక్ గ్రౌండ్, స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీ ఎంబీఏ పట్టా లోకేష్ కు అడ్వాంటేజ్.
- అయితే లోకేష్ నాతో పోటీ పడడమంటే చాలా కష్టం.
- టీచర్ల బాగోగులు చూసుకునే బాధ్యత నాది... విద్యార్థుల బాధ్యత టీచర్లది.. భావి భారత పౌరులను తీర్చిదిద్దాలి.
- నాకంటే వేరే రాష్ట్రం మెరుగ్గా ఉంటే నేను తట్టుకోలేను.
- ఎప్పుడూ రాష్ట్రాన్ని నెంబర్-1గా ఉండాలనే కోరుకుంటున్నాను.
- రాష్ట్రాన్ని నెంబర్-1గా చేసేందుకు అవసరమైన వసతులు కల్పించే బాధ్యత నాది... దాన్ని అందిపుచ్చుకునే బాధ్యత టీచర్లది.












# తురకపాలెం హెల్త్ ఎమర్జెన్సీ

## సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష

- శని, ఆది వారాల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు జరిపించండి
- ప్రతి ఒక్కరికి పూర్తి వైద్య పరీక్షలు
- మెలియోయిడోసిస్ అనుమానం.. 72 గంటల్లో రిపోర్టులు
- కేంద్ర వైద్య బృందాల సహాయం తీసుకోండి: సీఎం ఆదేశం
- సురక్షిత నీరు, పరిశుభ్ర వాతావరణం తప్పనిసరి
- కొత్త కేసులు నమోదు కాకుండా పూర్తిస్థాయి చర్యలు



**అమరావతి, సెప్టెంబర్ 5(ఎల్లో సింగం):** గత రెండు నెలలుగా గుంటూరు జిల్లా తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో సంభవిస్తున్న వరుస మరణాలపైనా, ఆ గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్యారోగ్య శాఖాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో దీనిపై చర్చించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. జూలై, ఆగస్ట్ నెలల్లో ఈ గ్రామం నుంచి 20 మంది చనిపోవడానికి గల కారణాలపై మొదట దృష్టి పెట్టాలని... ముందుగా అనుమానిత లక్షణాలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అన్నికోణాల్లోనూ పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం శని, ఆది వారాలు ప్రత్యేక వైద్య బృందాలు తురకపాలెం పంపించాలని... గ్రామంలోని అందరికీ నిర్దేశిత 42 వైద్య పరీక్షలు నిర్వహించి సోమవారం కల్లా హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలన్నారు. అక్కడ ప్రజల్లో నమ్మకాన్ని పెంచాల్సిన బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి... దీనిని హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించాలన్నారు. అనారోగ్య తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని ఆస్పత్రుల్లో చేర్పించి అత్యవసర చికిత్స అందించాలని ఆదేశించారు.

### కేంద్ర వైద్య బృందాల సాయం తీసుకోండి:

సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'ఎయిమ్స్ సహా కేంద్ర వైద్య బృందాలు రప్పించండి...అవసరమైతే అంతర్జాతీయ వైద్యుల సాయం తీసుకోండి... పీల్చే గాలి, తాగే నీరు, తినే తిండి, భూమి ద్వారా బ్యాక్టీరియా వ్యాపించే అవకాశం ఉంది. అప్రమత్తంగా వ్యవహరించండి. తురకపాలెంలో అందరికీ సురక్షిత తాగునీరు అందించండి. పరిశుభ్రమైన వాతావరణం, ఆహారంపై అవగాహన కల్పించండి. ప్రతీ రోగిని వైద్య పర్యవేక్షణలో ఉంచాలి. హెల్త్ ప్రొఫైల్ నిరంతరం పర్యవేక్షించాలి. కొత్త కేసులు ఏమాత్రం నమోదుకాకూడదు. పరిస్థితులు నియంత్రణలోకి రావాలి... స్థానికుల్లో నమ్మకాన్ని పెంచాలి. జ్వరంతో బాధపడుతున్నవారి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండండి.' అని సీఎం సూచించారు.

### 72 గంటల్లో రిపోర్టులు:

మరోవైపు తురకపాలెంలో ప్రస్తుతం ఉన్న కేసులను పరిశీలిస్తే 'మెలియోయిడోసిస్' లక్షణాలు ఉన్నట్టు వైద్యాధికారులు అనుమానం వ్యక్తం చేశారు. బ్లడ్ శాంపిల్స్ ల్యాబులకు పంపడం జరిగిందని... 72 గంటల్లో రిపోర్టులు వస్తాయని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. పశుపోషణ పైనా ఎక్కువ మంది ఆధారపడటంతో పశువుల నుంచి ఏమైనా బ్యాక్టీరియా వ్యాప్తి చెందవచ్చనే కోణంలోనూ పరిశీలన జరుపుతున్నామన్నారు. తురకపాలెంలో డయాబెటిస్, హైపర్ టెన్షన్, కార్డియాక్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి వ్యాధులు ఎక్కువుగా ఉన్నాయని... అలాగే అక్కడ ఆల్కహాల్ వినియోగం అధికంగా ఉందని, స్టోన్ క్రషర్లు ఆ ప్రాంతంలో ఎక్కువుగా ఉండటంతో వాతావరణ నాణ్యతను కూడా చెక్ చేస్తున్నామని వివరించారు. మొదట జ్వరం, దగ్గు, తర్వాత ఊపిరితిత్తులు దెబ్బతినడం వంటి లక్షణాలు ఎక్కువ మందిలో సాధారణంగా కనిపిస్తున్నాయని అధికారులు చెప్పారు. యాంటిబయాటిక్స్ ఆరు వారాలు నిరంతరాయంగా వాడటం వల్ల వ్యాధి నియంత్రణలోకి వస్తోందని చెప్పారు. దీనిపైన మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నామన్నారు. మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్ కూడా పరిశోధన చేస్తోందని తెలిపారు.

### మెలియోయిడోసిస్:

మెలియోయిడోసిస్ ప్రధానంగా భూమిలోనూ, నిల్వ నీరులో, తడి నేలలో ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలంలో, వరదల సమయంలో వ్యాప్తి చెందుతుంది. డయాబెటిస్, కిడ్నీ, లివర్ సమస్యలు ఉన్నవారు... వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు... రైతులు, నీటిలో ఎక్కువగా పనిచేసేవారు ఈ వ్యాధికి గురయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు చెప్పారు. మట్టిలో, నీటిలో ఉన్న బ్యాక్టీరియా గాయాలు లేదా చర్మ పగుళ్లు ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు. కాలుష్యమైన నీరు తాగినా, ఒక్కోసారి శ్వాస ద్వారా కూడా సంక్రమించవచ్చని చెప్పారు.

# ఈజ్ ఆఫ్ జస్టిస్

## - ప్రజలుకు చేరువవుతున్న న్యాయం: సీఎం చంద్రబాబు

- విశాఖలో ఏడీఆర్ ఎకో సిస్టమ్‌కు శ్రీకారం
- సత్వర న్యాయానికి మీడియేషన్ మార్గం
- ఆధునిక టెక్నాలజీతో న్యాయ సేవలు చేరువ
- వివాద పరిష్కారాల్లో శాంతియుత మార్గాలకు ప్రాధాన్యం
- పురాణాల నుంచే ప్రత్యామ్నాయ న్యాయ భావనలు
- పౌరులకు న్యాయం ఓ గౌరవంగా మారాలి
- వినూత్న న్యాయ విధానాలకు విశాఖ కేంద్రం
- నూతన వ్యవస్థలు - వేగవంతమైన న్యాయం
- సాంకేతికత తోడ్పై న్యాయ వ్యవస్థలో సంస్కరణలు
- ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు హాజరైన సీఎం చంద్రబాబు






**విశాఖ, సెప్టెంబరు 5(ఎల్లో సింగం):** ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం అందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ వ్యవస్థలో మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలే ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు. శుక్రవారం విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్థవంతంగా చేరుతుందన్నారు. మీడియేషన్ అంశం భారత్ కు కొత్తకాదని తరాలుగా మనకు అందుబాటులో ఉందని తెలిపారు. పురాణాల్లో శ్రీకృష్ణుడు ఓ సమర్ధవంతమైన మీడియేటర్ గా వ్యవహరించారని ముఖ్యమంత్రి అన్నారు. గతంలో మన పూర్వీకులు, గ్రామపెద్దలు సమర్ధంగా మీడియేషన్ ప్రక్రియను నిర్వహించేవారని తెలిపారు. ముఖ్యమంత్రి ఇంకా మాట్లాడుతూ.. "విశాఖపట్నంలో జ్యుడీషియల్, మధ్యవర్తిత్వ రంగాలపై చారిత్రాత్మక కాన్ఫరెన్స్ నిర్వహించటం సంతోషదాయకం. ప్రజాస్వామ్యంలో భారతీయ న్యాయవ్యవస్థ ఓ మూల స్తంభం. రాజ్యాంగపరమైన హక్కుల్ని, చట్టాన్ని కాపాడే అత్యంత కీలకమైన వ్యవస్థ. నిబద్ధతకు, నిష్పాక్షికతకు, పారదర్శకతకు పెట్టింది పేరు. కొన్ని సమయాల్లో కాస్త ఆలస్యమైనా న్యాయం దక్కుతుందనే నమ్మకం ప్రతీ పౌరుడికీ ఉంది. భారత్ అత్యంత వేగంగా సంస్కరణల్ని అమలు చేస్తోంది. గత ఏడాదిగా ఏపీలో వంద బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థలు తమ కార్యకలాపాలు ఏర్పాటు చేస్తున్నాయి. కంపెనీలు, వ్యవస్థలు వస్తున్న నేపథ్యంలో వివాదాల పరిష్కారానికి మీడియేషన్ లాంటి ప్రత్యామ్నాయ న్యాయ వ్యవస్థలు అందుబాటులోకి రావాలి. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ సిస్టం రావాలి. సులభంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు టెక్నాలజీని కూడా అందిపుచ్చుకోవాలి." అని అన్నారు.

### విశాఖలో ఏడీఆర్ ఎకో సిస్టం ఏర్పాటుకు సిద్ధం

విశాఖలో ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ఎకో సిస్టం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. పెరిగిపోతున్న వివాదాలు, కేసుల పరిష్కారానికి కొత్తగా కోర్టులు ఏర్పాటు చేయటంతో పాటు మీడియేషన్, ఆర్బిట్రేషన్ కు కొత్త వ్యవస్థలు రావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికీ చాలా మంది పౌరులు కేసులు దాఖలు చేసి కోర్టులకు వెళ్లటం అవమానంగా భావిస్తారని దీన్ని మీడియేషన్ ప్రక్రియ చక్కని పరిష్కారమని అన్నారు. దేశం అమలు చేస్తున్న సంస్కరణలు, కొత్త వ్యవస్థలు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో వివాదాలు తగ్గించుకోవటమే ఆర్థిక వ్యవస్థకు కీలకం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దానికి అనుగుణంగా వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలను రూపొందించుకోవాల్సి ఉందన్నారు. ఈజ్ ఆఫ్ జస్టిస్ ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్, మొబైల్ అప్‌డేట్స్ లాంటి సాంకేతికతను అమలు చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహ, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు.

# బీసీ సంక్షేమశాఖకు స్కోచ్ అవార్డు

- హర్షం వ్యక్తం చేసిన మంత్రి సవిత
- బీసీలపై సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం ఈ అవార్డు

అమరావతి : ఎల్లో సింగం

బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వరించింది. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధతమయ్యే నిరుద్యోగ బీసీ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు గానూ 2025 సంవత్సరానికి సంబంధించి ఈ అవార్డు లభించింది. ఈ అవార్డును ఈనెల 20 తేదీన న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ, సివిల్ సర్వెసెస్ కు ఉచిత కోచింగ్ అందజేశారు. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహణ చేపట్టింది. అత్యధిక ఉపాధ్యాయ పోస్టులను బీసీ నిరుద్యోగ యువత సాధించాలన్న లక్ష్యంతో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించింది. ఈ ఉచిత శిక్షణ కేంద్రాల ద్వారా 1,674 మందికి కోచింగ్ అందజేశారు. వారికి నెలకు రూ.1500ల చొప్పున స్టయిఫండ్, పుస్తకాల కొనుగోలు మరో రూ.1000లు అందజేశారు. ఆన్ లైన్ లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ నిర్వహించగా, 4,774 మందికి ఈ శిక్షణను వినియోగించుకున్నారు. ఇలా ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా 6,470 మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డీఎస్సీ సన్నద్ధతకు ఉచిత శిక్షణ అందజేశారు. సివిల్ సర్వెసెస్ కు కూడా 83 మంది బీసీ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం ఉచిత శిక్షణ అందజేసింది. ఈ శిక్షణల ద్వారా వందలాది మంది బీసీ అభ్యర్థులు టీచర్, గ్రూప్-1, రైల్వే సహా వివిధ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించగలిగారు.

**స్కోచ్ అవార్డు రాకపై మంత్రి సవిత హర్షం**

బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వరించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. నిరుద్యోగ బీసీ యువతను ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నత స్థానాల్లో నిలపాలన్న లక్ష్యంతో మెగా డీఎస్సీ, సివిల్ సర్వెసెస్ కోచింగ్ అందజేసినట్లు తెలిపారు. ఉచిత శిక్షణ ద్వారా ఎందరో బీసీ అభ్యర్థులు పలు ప్రభుత్వం ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు.ఉచిత శిక్షణ ద్వారా ఎందరో బీసీ అభ్యర్థులు పలు ప్రభుత్వం ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. బీసీ యువత ఉన్నతికి సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికిఈఅవార్డు నిదర్శన మన్నారు.జగన్ ప్రభుత్వంలో బీసీలు తీవ్ర నిరాదరణకు గురయ్యారన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. బీసీల స్వయం ఉపాధి యూనిట్లు అందజేయకుండా నోట్లో మట్టికొట్టారన్నారు. నా బీసీలంటూ వెనుకబడిన తరగతుల వారిని జగన్ ఓటు బ్యాంకుగానే చూశాడ న్నారు. బీసీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఈ అవార్డు రాకతో తమపై మరింత బాధ్యత పెరిగిందని మంత్రి సవిత తెలిపారు.



## 108 వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల







శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి సెప్టెంబర్ 5 :-

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం ఉదయం శృంగవరపుకోట శాసనసభరాలు కోళ్ల లలిత కుమారి, 108 నూతన వాహనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్న కొత్తవలస పిహెచ్సి సుమారు 24 గ్రామపంచాయతీలు 56,000 పైసలు జనాభా కలిగి ఉన్నారని ఏదైనా అత్యవసర వైద్యం కావలసిన సమయాల్లో ప్రజలు 108 వాహనాన్ని ఆశ్రయించడం వాణి ద్వారా సహాయం పొందుతున్నారని ఇప్పటివరకు సేవలు అందించిన 108 వాహనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకున్నందున. స్థానిక నాయకుల సమాచారంతొ అత్యాధునిక హక్కులతో 24 గంటలు ఆక్సిజన్ మోనిటర్స్ 20 సదుపాయాలతో జిల్లాలో మొట్టమొదటి నూతన అంబులెన్స్ ను కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందించడం జరిగిందని దీని రాకతో మండల పరిధిలో ఉన్న ప్రజలతోపాటు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రజలకు కూడా ఈ వాహనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్లీట్ మేనేజర్ %ఖ% భాస్కరరావు, జిల్లా మేనేజర్ మన్మధ నాయుడు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ పల్లి రవి కుమార్,ఈ కార్యక్రమంలో దాసరి సంక్షేమ సంఘం చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, కొత్తవలస %ుూాజూ% చైర్మన్ కోళ్ల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి రాము, విశాఖ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, విశాఖ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోరుపోలు అప్పారావు, నక్కరాజు చిన్నరాము, టిడిపి రాష్ట్ర అయ్యర్క సాధికార కమిటీ కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు లెంక శ్రీను, కార్యనిర్వహక కార్యదర్శి విరోతు శివాజీ, పిల్లా అప్పలరాజు, మరియు కొత్తవలస మండలంలో గల టిడిపి నాయకులు కార్యకర్తలు పిహెచ్సి వైద్య అధికారులు పాల్గొన్నారు

## సాహస యాత్ర... సేవా సంకల్పం!

### ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే మానవీయ పర్యటన





రంపచోడవరం ఎల్లో సింగం

రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషా దేవి నియోజకవర్గ పర్యటించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు వడ్డీగూడెం నుండి ప్రారంభమైంది. అనంతరం కూనవరం వంతెన వద్ద బోటు మార్గంలో అంతర్గ్రామాలకు ప్రయాణం చేశారు. చింతరేవుపల్లి, రామవరం వంటి ముంపు గ్రామాలను సందర్శించి, సుమారు 20 కిలోమీటర్లు నాటు పడవ పై ప్రయాణించి స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల జీవన పరిస్థితులపై ఎమ్మెల్యే మక్కువ చూపి, సాహసోపేతంగా ముంపు ప్రాంతాల్లో పర్యటించడాన్ని గ్రామస్తులు హర్షంతో స్వాగతం పలికారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం కూనవరం మండలంలోని విజయభాస్కర్ కాలనీని పరిశీలించిన ఎమ్మెల్యే, సాయంత్రం 4 గంటలకు శబరి కొత్తగూడెంలో పర్యటించారు. అక్కడ ప్రజల సమస్యలు తెలుసుకుని, ప్రభుత్వ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. కూనవరం, వి.ఆర్.పురం మండలాల్లో వరద ప్రభావితులను పరామర్శించిన ఎమ్మెల్యే, “ప్రజలతో కలిసి ఉండటమే నా ధ్యేయం” అని పేర్కొన్నారు. పర్యటన సందర్భంగా ప్రజలు ఇచ్చిన ఆత్మీయ స్వాగతానికి ఎమ్మెల్యే ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మీడియా మిత్రులు కూడా ఈ కార్యక్రమాన్ని సమగ్రంగా కవరేజ్ చేశారు. ఈ పర్యటనలో నియోజకవర్గ అబ్జర్వర్ కొల్లుబోయిన శ్రీనివాసరావు, జడ్పిటిసి సభ్యులు రంగారెడ్డి, ఆచంట శ్రీనివాస్, మైనార్టీ సెల్ కార్యదర్శి సుబాన, జనసేన పార్టీ నేతలు, బీజేపీ జిల్లా కార్యదర్శి కామేశ్వరి, ఇతర కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రేమ, కరుణ, ధార్మిక చింతనే “మిలాద్ ఉన్ నబి” పర్వదినానికి నిర్వచనం

### పండ్లు, బ్రెడ్లు పంపిణి చేసిన టీడీపీ నాయకులు కృష్ణ కిషోర్

గిద్దలూరు ఎల్లో సింగం

గిద్దలూరు పట్టణంలో మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు, టీడీపీ నాయకులు శ్రీ ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి గారు, పట్టణ మైనార్టీ నాయకులతో కలిసి వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారికీ పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. ఇస్లాం ధర్మ పరిరక్షణ కోసం అల్లా నియమించిన చివరి ప్రవక్త “మహమ్మద్ “ జన్మదినం సందర్బంగా ఆ దివ్యచరితుడు బోధించిన ప్రేమ, ధాత్రుత్వం, కరుణ, ధార్మిక చింతన, సమైక్యత భావనతో శాంతియుత సమాజం పునరంకితం అవుదామని నియోజకవర్గ ప్రజలందరికి “ మిలాద్ ఉన్ నబి “ శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి



షేక్ పెద్ద మస్తాన్, 18వ వార్డు కౌన్సిలర్ షేక్ షేక్షావలి, దూదేకుల నాయబ్ ఖాజా, మరియు పట్టణ కౌన్సిలర్లు బిల్లా రమేష్, లోక్కు రమేష్ తదితరులు పాల్గోన్నారు

# యూరియా పంపిణీపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

**- రాష్ట్రంలో యూరియా నిల్వలు, సరఫరాలపై కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు**

**- అధికారిక లెక్కలు - గ్రౌండ్ లెవెల్ నిల్వల్లో తేడా లేకుండా పర్యవేక్షణ చేయాలి**

**- క్రిష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో సమస్యలను కలెక్టర్లు త్వరగా పరిష్కరించాలని ఆదేశం**

అమరావతి, ఎల్లో సింగం

రాష్ట్రంలో యూరియా నిల్వలు, పంపిణీ, సరఫరాలపై క్రిష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, కడప, ఏలూరు, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో మంత్రి మాట్లాడుతూ జిల్లాల్లో యూరియా సరఫరా సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను అధిగమించాలని సూచించారు. అధికారిక లెక్కలు %-% గ్రౌండ్ లెవెల్ నిల్వల్లో ఎలాంటి తేడా లేకుండా పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. జిల్లాల్లో ఉన్న యూరియా నిల్వల వివరాలను తక్షణం అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. క్రిష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నందున కలెక్టర్లు త్వరితగతిన స్పందించి పరిష్కరించాలన్నారు. నిల్వలు ఎక్కువున్న ప్రాంతాల నుండి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. రబీ సీజన్ కోసం 9.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గంగవరం, కాకినాడ పోర్టుల నుండి రాష్ట్రానికి రావాల్సిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సమయానికి చేరుకునేలా రాష్ట్ర అధికారులు, పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సోషల్ మీడియా, వార్తా పత్రికల్లో వచ్చే తప్పుడు కథనాలపై వెంటనే స్పందించాలని, ప్రతిరోజూ వాస్తవాలు, యూరియా నిల్వల పరిస్థితిపై మీడియాకు కలెక్టర్లు వివరణ ఇవ్వాలని సూచించారు. యూరియా సరఫరాపై డయల్ యూవర్ కలెక్టర్ అనే కార్యక్రమానికి ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాను మంత్రి అభినందించారు. పలు చోట్ల మన గ్రోమోరు దగ్గర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక షాపులు ఏర్పాటు చేసి రైతులకు యూరియా అందేలా కలెక్టర్లు చొరవ చూపాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల వారిగా యూరియా నిల్వలపై ప్రత్యేక దృష్టి పెడితే ఒక అంచనాకు వస్తామని, రైతులకు సులువుగా పంపిణీ చేసేందుకు అడ్డంకులు తొలుగుతాయన్నారు. మండలాల వారిగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, రాబోవు 10 రోజుల వరకు కలెక్టర్లు యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. అవసరమైతే టోకెన్ పద్ధతిలో యూరియా పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో యూరియా పంపిణీ కి సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ తయారుచేసి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ పర్యవేక్షిస్తుందని ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ మంత్రికి తెలిపారు. ఈ టెలీకాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ , వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, క్రిష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, శ్రీకాకుళం జిల్లా స్వప్నిల్ దినకర్ పుద్నకర్, బాపట్ల



జిల్లా కలెక్టర్ మురళి, విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకున్న జి. భూషణ్‌రావు

**- ఉత్తమ ఉపాధ్యాయుడిని ఘనంగా సత్కరించన మాజీమంత్రి కళా వెంకట్రావు, కలెక్టర్ అంబేద్కర్,**

**- ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడు ఉత్తమ సమాజాన్ని నిర్మించగలరని నేతల కితాబు**

విజయనగరం, ఎల్లో సింగం

దేశ భవిష్యత్తును మార్చే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనిని మాజీమంత్రి చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా విజయనగరం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో గురుపూజోత్సవ వేడుకలు శుక్రవారం ఘనం జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీమంత్రి, ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు సమాజ నిర్మాణంలో గురువులది అత్యంత కీలకమైన బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ నేపథ్యంలో పాలకొండ ఉంగరాలమెట్టలోని ఏపీ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్‌గా పనిచేస్తున్న జీ భూషణరావును ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుతో సత్కరించారు. విజయనగరం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్, మాజీమంత్రి కిమిడి కళా వెంకట్రావు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి మెమెంటో, సర్టిఫికెట్ ప్రధానం చేశారు. కుటుంబ సభ్యులు, తోటి ఉపాధ్యాయుల సమక్షంలో క్రాఫ్ట్ టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందుకున్నారు.

ఉత్తమ సమాజాన్ని నిర్మించేది ఉత్తమ





ఉపాధ్యాయులే: కలెక్టర్ అంబేద్కర్, ఎమ్మెల్సీ గాదె భగవంతుడి కూడా లేని గొప్ప స్థానాన్ని గురువుకు ఈ సమాజం అందించిందని అలాంటి గురువు జీ భూషణరావు అని కలెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్ కొనియాడారు. ఉపాధ్యాయుల ఈ దేశ భవిష్యత్తు నిర్మాతలని చెప్పుకొచ్చారు. సామాజిక విలువలతో కూడిన విద్యను నేర్పించాల్సిన అవసరం కూడా ఉందని ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు సూచించారు. గతంలో మాదిరి బోధన చేయడం కాకుండా ప్రపంచీకరణ నేపథ్యంలో ఏర్పడిన పరిస్థితులను ఎదుర్కొని జీవితంలో స్థిరపడే విధంగా విద్యను బోధించాలని సూచించారు. ఒక విద్యార్థి కుటుంబం తర్వాత అత్యధిక సమయము గడిపేది టీచర్స్ దగ్గరనే అందుకే ఉపాధ్యాయులు ఏ విధానాలనైతే అమలు చేస్తూ ఉంటారో తన దగ్గర ఉన్న విద్యార్థులు కూడా అదే వ్యక్తిత్వాన్ని అవలంబిస్తారని అందుకే విలువలతో కూడిన వ్యక్తిగా ఉపాధ్యాయులు జీవనం సాగించాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయుడు మాత్రమే ఉత్తమ సమాజ నిర్మాణాన్ని చేయగలరని ఎమ్మెల్సీ శ్రీనివాసుల నాయుడు చెప్పుకొచ్చారు.

**ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం సంతోషం: జీ భూషణ రావు**

ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అవార్డు గ్రహీత, టీచర్ జీ భూషణరావు అన్నారు. మాజీమంత్రి కిమిడి కళా వెంకట్రావు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, కలెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తన కుటుంబ సభ్యులతోపాటు టీచర్లు సైతం పాల్గొన్నారని వారందరి సమక్షంలో ఈ అవార్డు అందుకోవడం ఒక మరిచిపోలేని అనుభూతి అని అన్నారు. ఒక క్రాఫ్ట్ టీచర్‌గా విద్యార్థులకు ఎన్నో బోధించానని ...విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసేందుకు ప్రయత్నం చేశానని చెప్పుకొచ్చారు. ఒక విద్యార్థి కుటుంబం తర్వాత అత్యధిక సమయము గడిపేది ఉపాధ్యాయులు అయిన తమ వద్దే కాబట్టి తాను ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు క్రాఫ్ట్ సబ్జెక్టుపైనే కాకుండా సామాజిక అంశాలు, వ్యక్తిత్వ వికాసం, పర్యావరణం వంటి అంశాలపై కూడా తెలియజేసేవాడినని అవార్డు గ్రహీత, టీచర్ జీ భూషణరావు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన సందర్భంగా జీ భూషణరావును తోటి ఉపాధ్యాయులతోపాటు కుటుంబ సభ్యులు, అధికారులు, బంధుమిత్రులు అభినందనలు తెలియజేశారు.

## వినాయకా... వీడ్కోలిక....





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పట్టణంలోని తదితర ప్రాంతాల్లో వినాయకుడి విగ్రహాలను గురువారం రాత్రి నిమజ్జనానికి తరలించారు.జెండా వీధిలో ఉన్న వినాయక విగ్రహానికి ఎమ్మెల్యే బేబినాయన దర్శించుకొని పూజలు చేశారు. మధ్యాహ్నం నుంచే పల్లకీ బండ్లలో అధిరోహించిన గణపతిని మంగళ వాయిద్యాలు నడుమ పట్టణంలోని నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చుతూ, రంగులు చల్లుకుంటూ యువత నృత్యాలు చేశారు. ఊరేగింపు అనంతరం రాత్రి పట్టణ శివారు ప్రాంతంలోని యుద్ధ స్తంభం దగ్గర ఉన్న బైరి చెరువు దగ్గర నిమజ్జనం చేశారు..

# ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు

దేవీపట్నం (ఎల్లో సింగం ప్రతినిధి)

:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం దేవీపట్నం గ్రామపంచాయతీ.ఇందుకూరు -1 R&R కాలనీ అగ్రహారం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర మరియు బిజెపి సభ్యులు ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి మరియు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించడం జరిగింది. బహుముఖ ప్రజ్ఞశాలి మాజీ రాష్ట్రపతి, అని గురువులకే గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు అత్యధిక సార్లు నోబెల్ నామినేట్ అయిన భారతీయుడు,విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే గురువులకు శుభాకాంక్షలుతమ బోధనలతో జాతి వికాసానికి పాటుపడుతున్న గురువులందరికీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు అని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు జయంతి మరియు ఉపాధ్యాయ దినోత్సవ శు భాకాంక్షలు అని ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి అయినాల వెంకటేశ్వరరావు, బిజెపి మండల సభ్యులు, వివిధ



మోర్చాల సభ్యులు అరగంటి వీరభద్ర రెడ్డి, కెచ్చల రామిరెడ్డి, బిజెపి కార్యకర్తలు గ్రామస్తులు కూటమి అబ్బాయి అరగంటి నాగిరెడ్డి చదల నాగిరెడ్డి నాయకులు మహిళలు యువకులు తదితరులు

# టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసీపీ నేతలు....

## పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెస్ రాజు,






**మడకశిరఎల్లో సింగం**

మడకశిర నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంచలంచలుగా కుప్పకూలుతోంది. తాజాగా మడకశిర నియోజకవర్గం, అమరాపురం మండలం, ఆగళి మండలాలకు చెందిన వైసిపి ముఖ్య నాయకులు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు గారు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి వచ్చామని వారు తెలిపారు. టిడిపిలోకి వచ్చిన వైసీపీ నేతలకు పసుపు కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెస్ రాజు గారు మరియు తిప్పే స్వామి గారు ఆహ్వానించారు. గత ఐదేళ్ల పాలనలో మడకశిర నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమానికి దూరమైందని కూటమి పాలనలో నియోజకవర్గాన్ని అభివృద్ధి మడకశిర నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమానికి దూరమైందని కూటమి పాలనలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని పార్టీలో చేరిన వారికి ఎమ్మెస్ రాజు గారు తెలియజేశారు. కూటమిపాలనలో నియోజకవర్గ ప్రజలకు మెరుగైన కూటమిపాలనలో నియోజకవర్గ ప్రజలకు మెరుగైన పరిపాలనను... సంక్షేమ పథకాలను అందించేందుకు, ప్రజా ప్రభుత్వాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. వైసిపి ఐదేళ్ల పాలనలో అనేక అవమానాలు, నిర్లక్ష్యానికి గురైన తాము నేడు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడతామని టిడిపిలో చేరిన వైసీపీ నేతలు తెలియజేశారు.

# ఆలయ అభివృద్ధికి పాటుపడాలి....

## ఎమ్మెల్యే బేబినాయన





**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

ఆలయ అభివృద్ధికి పాలకమండలి సభ్యులు పాటుపడాలని ఎమ్మెల్యే బేబినాయన సూచించారు. బొబ్బిలి పట్టణంలోని 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆలయాల కమిటీల నియామకం పారదర్శకంగా జరుగుతున్నాయన్నారు. హిందూ దేవాలయాలు నూతన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని వాటిని పరిక్షించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కింతలి బంగార్రాజు మాట్లాడు తూ బొబ్బిలి శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి బేబినాయన, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు ల సహకారంతో ఆలయ అభివృద్ధికి చేపడుతామని ఆంజనేయ స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా బాధ్యత లు స్వీకరించిన కింతలి బంగార్రాజు అన్నారు. ఎమ్మెల్యే బేబినాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గిరడ అప్పల స్వామి సమక్షంలో చైర్మన్ గా బంగారు రాజు బాధ్యతలు స్వీకరించారు.అలా గనే పాలకవర్గ సభ్యులుగా నియమించ బడ్డ సభ్యులు కూడా స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో అట్టహాసంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆలయ చైర్మన్ కింతలి బంగా ర్రాజు మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన బొబ్బిలి ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా నియ మించినటువంటి పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెద్దలు ఉంచిన నమ్మ కాన్ని వమ్ము చేయకుండా పెద్దల సహ కారంతో అభివృద్ధి చేస్తామని భక్తుల మె ప్పు పొందుతామని తెలిపారు.ఈ కార్య క్రమంలో పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు,రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ రౌతు రామ మూర్తి నాయుడు,అల్లాడ భాస్కరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఆలయ ఈవో లక్ష్మణరావు మరియు ఆలయ సిబ్బం ది, అభిమానులు పాల్గొన్నారు.పాలక వర్గ సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు...

# దోమల నిర్మూలనకు ఫ్రైడే- డ్రై డే



**విజయవాడ, ఎల్లో సింగం**

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాల మేరకు "ఫ్రైడే- డ్రైడే" కార్యక్రమం లో భాగంగా శుక్రవారం ఉదయం అయోధ్య నగర్ నందు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు విఎంసి బయాలజిస్ట్ వి కామేశ్వరరావు కీటక జనిత వ్యాధుల అవగాహనలో భాగంగా వివిధ రకాల దోమ కాటు వలన కలిగే వ్యాధులపై, దోమ జీవిత చక్రము దశలు, దాని నివాస ప్రాంతములను వివరించారు. ప్రాణాంతకమైన డెంగ్యూ వ్యాధిని కలిగించే ఈడీస్ దోమ, మన ఇల్లు పరిసరాలలో గల చిన్న చిన్న నీటి వనరులలో ఒక్కో దోమ సుమారు 200 గుడ్లు పెట్టి వృద్ధి చెందుతుందని, అలాగే మూతలు లేని ఇల్లు, ఇంటి పరిసర నీటి నిల్వలలో అనాఫిలస్ దోమ గుడ్లు పెట్టి వృద్ధి చెందుతుందని, ఇది మలేరియా వ్యాధి కారకమవుతుందని, వీధి కాలువలోని మురుగు నీటిలో బోదకాలు వంటి వ్యాధులు కలిగించే క్యూలెక్స్ దోమ వృద్ధి చెందుతుందని, క్యూలెక్స్ దోమ కాటు వలన బోధ వ్యాధి లేదు కనుక నొప్పి మంట వంటి చిరాకు మాత్రమే కలుగుతుందని కానీ మంచి నీటి వనరులలో పెరిగే ఏడిస్, అనాఫిలస్ దోమలు ప్రమాదకర వ్యాధులకు కారణమవుతున్నాయని, కనుక ఇల్లు, ఇంటి పరిసరాల్లోని నీటి నిల్వల పట్ల తీసుకొనవలసిన జాగ్రత్తలను వివరించారు.ఈ ర్యాలీలో నగరపాలక సంస్థ జోనల్ కమిషనర్ కే ప్రభుదాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, శానిటరీ సూపర్వైజర్, మలేరియా ఇన్స్పెక్టర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బంది , పాల్గొన్నారు.

## వర్షాకాలం దృశ్యా త్రాగునీటి సరఫరాలో జాగ్రత్తలు తీసుకోండి

### విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం



**విజయవాడ, ఎల్లో సింగం**

వర్షాకాలం దృశ్యా త్రాగునీటి సరఫరాలో జాగ్రత్తలు అవసరమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. శుక్రవారం ఉదయం శాఖధిపతులతో త్రాగునీటి సరఫరాపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో వర్షాకాలం దృశ్య త్రాగునీటిలో ఎటువంటి లోపం ఉండరాదని, శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేటట్టు చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు త్రాగునీటి పరీక్షలు చేస్తుండాలని ఏమైనా తేడాలు గమనించిన వెంటనే ఆ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని. ముఖ్యంగా కొండ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎటువంటి లోపం అంతరాయం ఉండరాదని, ప్రతి ఒక్కరికి త్రాగునీటి సరఫరా ఉండేటట్టు చూసుకోవాలని, అసిస్టెంట్ ఇంజనీర్లు ఎమినిటీలు కొండ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు వద్దకు వెళ్లి వారికి త్రాగునీటిలో ఏదైనా సమస్యలు ఉన్నాయా వంటి విషయాలపై వారి అభిప్రాయాలు, క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్కిల్ వారీగా అధికారులను వారికి ఉన్న సమస్యలను కమిషనర్ అడిగారు. సర్కిల్ వన్ లో ఎటువంటి సమస్యలు లేదని ఎప్పటికప్పుడు త్రాగునీటి పరీక్షలు చేస్తున్నారని, కమిషనర్ గారి ఆదేశాల మేరకు కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను వాళ్ళ అభిప్రాయాలు అడిగి తెలుసుకుంటామని తెలిపారు. సర్కిల్ 2 లో కూడా ఎటువంటి ఇబ్బందులు లేవని ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని తెలుపగా, కమిషనర్ రంగు మారిన నీరు అప్పుడప్పుడు వస్తున్నాయని ప్రజల వైపు నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి దానికి గల కారణాలు ఏంటి అని అడిగారు. కార్పొరేషన్ నిర్దేశిత సమయంలో నీటి సరఫరా చేసేటప్పుడు మాత్రమే వారు నీటిని పట్టుకోవాలని, ఆ సమయంలో కాకుండా ఇతర సమయాల్లో మోటర్ వేసి నీరును తీసుకున్నప్పుడు పైపులో ఉన్న నీరు మురికిగా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సర్కిల్ 3 లో కూడా ఎటువంటి ఇబ్బందులు లేవని నీటి పరీక్షలు ఎప్పుడు కప్పుడు నిర్వహిస్తున్నారు అని అధికారులు తెలిపారుసైడ్ డ్రైన్ లలో మంచినీటి పైపులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, ఇప్పటికే నగరంలో ఉన్న అన్ని డ్రైన్ లలో లో త్రాగునీటి పైపుల క్రాసింగ్ లను తొలగించినప్పటికీ ఇంకా ను ఏమైనా మిగిలిపోయి ఉన్నాచో అధికారులు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బోనెల...

## పలువురు ముస్లిము సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
ముస్లిం సోదరులకు ఎంతో ప్రధాన్యత గల ఈద్ మీలాదుల్ నబీ (మొహమ్మద్ ప్రవక్త వారి జన్మదిన వేడుక)లో పార్వతీ పురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. పార్వతీపురం పాలకొండ రోడ్డు లో గల జామియా మసీదు వద్ద ముస్లిం సోదరులతో కలిసి పాల్గొని ప్రత్యేక నమాజు కార్యక్రమాన్ని నిర్వ హించారు.మీలాదుల్ నబీ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తర్కి లాంటి దేశంలో ఈద్ మీలాదుల్ నబీ వేడుకలు ఘనంగా మీలాదుల్ నబీ వేడుకలు ఘనంగా జరుపుకుంటారని తెలిపారు, అదే మాదిరి మన దేశంలో అనేక చోట్ల ఈ వేడుకలు జరుగుతాయని, మన పార్వతీపురం లో కూడా ఇంత ఘనంగా జరగటం చాలా సంతోషం కలిగిందని, అందులో నేను పాలు పంచు కోవటం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. అల్లా ఆశీస్సు లు మనఅందరి మీద ఉంటాయని అన్నారు. భారతదేశం సెక్యూలరిజం కలిగిన దేశం అని, అందరం కలిసికట్టు గా సోదరాభావంతో కలిసి మెలిసి జీవి స్తున్నామని అన్నారు. నేను అనేక దర్గా లు , మసీదులు సందర్శించి నమాజ్ కార్యక్రమాల్లో పాల్గొన్నానని తెలిపారు.అనేక దర్గా లు , మసీదులు సందర్శించి నమాజ్





కార్యక్రమాల్లో పాల్గొన్నానని తెలిపారు. ప్రవక్త చూపించిన శాంతి, సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు.అలాగే ఎమ్మెల్యే బోనెల తో పాటు టీడీపీ పెద్ద లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్త లు పాల్గొని ముస్లిం సోదరులకు శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు, నాయకులకు, కార్యకర్తలకు ముస్లిం కమ్యూనిటీ జిల్లా ప్రెసిడెంట్ సయ్యద్ ఇబ్రహీం, కుల పెద్దలు, కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు ధన్యవాదములు తెలియజేశారు.

# నర్సాపురం మెటల్ క్వారీపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి

### రైతులకు నష్టం కలిగిస్తూ పర్యావరణాన్నికి హాని కలిగిస్తున్న క్వారీలను తక్షణమే మూసివేయాలి..ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్...

**రంపచోడవరం సెప్టెంబర్ 5 (ఎల్లో సింగం ప్రతినిధి):**
మండలంలో ఫోక్పేట పంచాయితీ నరసాపురం గ్రామం లో నిర్వహిస్తున్న రెండు నల్లరాయు క్వారీల వలన తమ పంట పొలాలకు నష్టం కలుగుతుందని బాంబ్ బ్లాస్టింగ్ చేయడం వలన ఇల్లు ధ్వంసం అవుతున్నాయని నరసాపురం గ్రామానికి చెందిన క్వారీ బాధితులు అనేకమార్లు రంపచోడవరం ఐటీడీఏ పీవోకు, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్, డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ వారికి ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను విమర్శించారు. శుక్రవారం నాడు నరసాపురం గ్రామంలో బాధిత గ్రామ ప్రజల నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురంలో రెండు నల్ల రాయి క్వారీలు నిర్వహించబడుతున్నాయని, ఇవి తప్పుడు మార్గంలో నిర్వహించబడుతున్నాయని, సరైన అనుమతులు లేకుండా నిర్వహించబడుతున్నాయని, పీసా చట్టం ప్రకారం గ్రామ అభివృద్ధికి చెందాల్సినటువంటి నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, అంతేకాక ఆ క్వారీల వలన క్వారీ పక్కన ఉన్న రైతులకు నష్టం జరుగుతుందని, బాంబ్ బ్లాస్టింగ్ వలన గ్రామంలో ఇల్లు ధ్వంసం అవుతున్నాయని వీటిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలతో పాటు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కూడా రంపచోడవరం ప్రాజెక్టు ఆఫీసర్ కు, సబ్ కలెక్టర్ లకు, జిల్లా కలెక్టర్, మైన్షన్ జియాలజీ డైరెక్టర్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని అయినా ఇప్పటివరకు బాధితులకు ఎటువంటి న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. బాధితుల తరఫున ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ న్యూఢిల్లీ వారిని కూడా ఆశ్రయించడం జరిగిందని దీనికి స్పందించిన షెడ్యూల్ తెగల కమీషన్ అల్లూరు జిల్లా కలెక్టర్ కి నివేదిక ఇవ్వాలని నోటీసులు కూడా పంపించడం జరిగిందని కానీ ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ గాని స్థానిక అధికారులు గాని ఆ నోటీసు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. రంపచోడవరం వస్తున్నటువంటి ఐఏఎస్ అధికారులు అందరూ కూడా క్వారీ నిర్వహణదారులకే కొమ్ముకాస్తున్నారు తప్ప ఆ క్వారీ వల్ల నష్టపోతున్నటువంటి రైతులకు బాధిత ప్రజలకు ఏ రోజు కూడా అండగా లేరని ఆయన మండిపడ్డారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం వారికి ఫిర్యాదు చేసినప్పుడల్లా విచారణకు ఆదేశిస్తున్నాను అని చెప్పటమే తప్ప ఇప్పటివరకు ఏ ఉన్నత స్థాయి అధికారులు కూడా నరసాపురం గ్రామంలో క్షేత్రస్థాయి విచారణకు



రాలేదని ఆయన అన్నారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ లో రెండుసార్లు కూడా ఫిర్యాదు చేసిన బాధితులనే పిలిసి విచారణ చేశారు తప్ప నరసాపురం గ్రామానికి సబ్ కలెక్టర్ రాలేదని ఆయన విమర్శించారు. గతంలో ఉన్న సబ్ కలెక్టర్ కల్పన శ్రీ, ప్రస్తుత సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ వీరిద్దరు కూడా బాధితులు పక్షాన ఎప్పుడు మాట్లాడలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ప్రముఖ దినపత్రికలో క్షేత్రస్థాయిలో జరిగే పరిస్థితులను విపులంగా ప్రచురించినప్పటికీ అధికారుల్లో మాత్రం చలనం లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మార్వో మాత్రమే గ్రామస్థాయి విచారణకు వచ్చి పూర్తి స్థాయి గ్రామసభ నిర్వహణ అయిపోకముందే వెళ్లిపోవటం జరిగిందని, ఆర్ ఐ స్థానిక విఆర్ఓ తప్పుడు పద్ధతిలో విచారణ జరిపి మీ సమస్య పరిష్కారమైంది అంటూ ఫిర్యాదుదారులకు నోటీసీ ఇచ్చి వెళ్ళిపోయారని ఇది అత్యంత దారుణమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్థానిక ఐఏఎస్ అధికారులు, రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న నరసాపురం నల్లరాయి క్వారీలను నిలుపుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే అధికారుల నిర్లక్ష్యంపై బాధితుల తరఫున ఆదివాసి సంక్షేమ పరిషత్ న్యాయపోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్ బాధిత ప్రజలు కోసు దేవి శ్రీదేవి, కోటం పండమ్మా, పొడియం అరుణకుమారి, సారపు దుర్గ భవాని, చోడి అనిల్ కుమార్ దొర, కోటం శివకుమార్ దొర తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందలో ఘనంగా గురుపూజోత్సవం



**సీతంపేట సెప్టెంబర్ 5(ఎల్లో సింగం)**
స్థానిక వివేకనంద విద్యా భారతిలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్తమఉపాధ్యాయులైన చుక్కలు దుర్గాప్రసాద్ రావు, హరినాన ప్రకాశంను దుశ్శాలువాతో సత్కరించి ఘనంగాసన్మానించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వేమకోటి సాయికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే సామరెల్లిగిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సర్వేపల్లిరాధాకృష్ణ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. పాఠశాలలో విద్యార్థులకుఆటల పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులుఅందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఆరికభాస్కరరావుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు.

## శ్రీ విఘ్నేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ చతుర్థి వేడుకలు



**విజయవాడ, ఎల్లో సింగం**
హెచ్ బీ కాలనీ, ఎల్ ఐ సి బిల్డింగ్ వద్ద శ్రీ విఘ్నేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో గణేష్ చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు.గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. కమిటీ సభ్యులు కోపూరి గగన్, నాని, హాసన్ , నాగరాజు, హేమంత్ , చుండూరు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు.గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు...గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. కమిటీ సభ్యులు కోపూరి గగన్, నాని, హాసన్ , నాగరాజు, హేమంత్ , చుండూరు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందిస్తాం

### జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ ఆదాడ మోహనరావు

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
పార్వతీపురం నియోజకవర్గంలో రైతులకు యూరియా సరఫరా సరిగ్గా చెయ్యడం లేదని వివిధ గ్రామాల జనసైనికులు మరియు సీనియర్ నాయకులు గొర్లి చంటి పార్వతీపురం జనసేన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ఆదాడ మోహనరావు దృష్టికి తీసుకురావడంతో దీనిపై స్పందించిన ఇన్ ఛార్జ్ వ్యవసా య అధికారులతో మరియు రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ మేనేజర్ తో మాట్లా డం జరిగిందని తెలిపారు, పార్వతీపు రం మన్యం జిల్లాకి దాదాపు 400 టన్ను లు కేటాయిస్తూ దానిలో భాగంగా 100 టన్నులు ఎరువులు పార్వతీపురం నియోజకవర్గంనికి శనివారం నాటికి చేరుకుంటాయి కాబట్టి రైతులు అధైర్య పడవద్దు అని ప్రజలందరికీ ఎరువులు చేరే విధంగా అధికారులతో మాట్లాడ టం జరిగిందని



తెలియజేశారు. ఇలా రైతులు యొక్క సమస్యలను నా దృష్టి కి తీసుకు వచ్చినందుకు ప్రతి ఒక్క జన సైనికుడికి ధన్యవాదాలు తెలియజేశారు.

# గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సర్వం సిద్ధం

- జిల్లా నలుమూలల నుంచి భద్రాచలం తరలి రానున్న వేలాది విగ్రహాలు
- కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్ లో భారీ స్వాగత వేదిక ఏర్పాటు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం( సెప్టెంబర్ 5)

వినాయక చవితి ఉత్సవాలు నేడు నిమజ్జన కార్యక్రమంతో ముగియనున్నాయి. జిల్లా నలుమూలల నుంచి మాత్రమే కాకుండా కొత్తగూడెం. రుద్రంపూర్. తదితర గ్రామపంచాయతీ నుంచి కూడా పెద్ద ఎత్తున విగ్రహాలు భద్రాచలం గోదావరి నది తీరానికి తరలి రానున్నాయి. ఇందుకోసం అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. భారీ క్రెన్లు, గజ ఈత గాళ్ళను సిద్దంగా ఉంచారు. శనివారం అర్ధరాత్రి వరకు ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగనుంది. జిల్లా కలెక్టర్ జీతేష్ పటేల్ నేతృత్వంలో అధికార యంత్రాంగం ఇందుకు సంబందించిన ఏర్పాట్లలో నిమగ్నమైంది. జిల్లా కేంద్రం కొత్తగూడెం పట్టణంలో విశ్వ హిందూ పరిషత్, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సూపర్ బజార్ సెంటర్ వద్ద భారీ స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. గత 40 ఏళ్లుగా ఈ అనవాయితీ కొనసాగుతుంది. ఈ ఏడాది కూడా ఆ సంప్రదాయం కొనసాగిస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మీడియకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం 4.00 గంటలకు ప్రకాశం స్టేడియంలో గణపతికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుంచి శోభా యాత్రగా బస్ స్టాండ్ నుంచి సూపర్ బజార్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద స్వాగతం అందుకుని నిమజ్జనం నిమిత్తం భద్రాచలం బయలుదేరుతాడని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరు కానున్నారు. పెద్ద సంఖ్యలో హాజరు కావాలని అయన పిలుపునిచ్చారు..రుద్రంపూర్గ్రామపంచాయతీ నుంచి. వరసిద్ధి వినాయకుని నిమజ్జనానికి. సకినాల సమ్మయ్య ఆధ్వర్యంలో. ఈరోజు నిమజ్జనానికి వెళు_న్న. వినాయకుడికి తోడుగా. కమిటీ మెంబర్స్. హరీషు. బాలయ్య స్వీట్ షాప్ ఓనర్ రాంబాబు. ప్రవీణ్ కుమార్. శ్రీకాంత్. ఆంజనేయ. చలిగంటి బాబు. మందసంజీవరావు. బొక్క సత్యనారాయణ.. యోగ మాస్టర్ రాజమౌళి. వాటర్ కన్ని. నక్క నాగరాజు. మరియు తదితరులు పాల్గొన్నారు



# డ్రగ్స్ వినియోగిస్తే వినాశనమే...!

- ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలను సన్మార్గంలో నడపాలి
- భగవద్గీత, బైబిల్, ఖురాన్ ఏ గ్రంథమైనా విజయపథంలో నడిపిస్తుంది
- చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

డ్రగ్స్ వినియోగిస్తే వినాశనమే నని పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన అన్నారు.శుక్రవారం పార్వతీపురం లోని వాసవి గాయత్రి డిగ్రీ కళాశాలలో జరిగి న ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె యుక్త వయసు లో ప్రేమ ఆకర్షణ, బెట్టింగ్, సిగరెట్, మందు, గంజాయి తదితర డ్రగ్స్ విని యోగం, బెట్టింగ్ తదితర చెడు వ్యసనా లలో కూరుకుపోయి వాటి నుండి బయ ట పడలేక ఆత్మహత్యకు ప్రయత్నించే యువకుడిని భగవద్గీత బోధన ద్వారా మంచి మనిషిగా తీర్చిదిద్దే ఒక సందేశా త్మకమైన షార్ట్ ఫిల్మ్ ను ఆమె ఆవిష్క రించారు.ఆ విద్యాసంస్థల కరస్పాండెం ట్ పీవీకే మణికుమార్, ఎంవిఎస్ శర్మ, అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో షార్ట్ఫిల్మ్ ప్రత్యేక ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించిన వంగల దాలినాయు డు, అజయ్ మహేశ్వరలను, కథ %-% మాటలు %-% స్క్రీన్ప్లే %-% ఎడిటింగ్ %-% దర్శకత్వం సతీష్ కుమార్ ఏగిరెడ్డి ని అభినందించారు. ఈ చిత్రం వైఎస్ కె మూవీస్ యూట్యూబ్ ఛానెల్లో స్ట్రీమింగ్ అవుతోందన్నారు. చిత్రానికి ప్రత్యేకతగా ఎ ఒన్ టెక్నాలజీతో సం గీతం సమకూర్చడం ఆకర్షణీయంగా ఉందన్నారు.ఈ సందర్భంగా పార్వతీ పురం ఏఎస్పీ అంకిత సురానా మాట్లా డుతూ బంగారు జీవితానికి బాటలు వేసేది ఉపాధ్యాయులే అన్నారు. పిల్లల దినచర్యను తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు గమనించాలన్నారు. వారిని సన్మార్గంలో నడపాలన్నారు.అనంతరం ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లా డుతూ ప్రతి ఒక్కరి జీవితంలో సమ స్యలు వస్తాయన్నారు. వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. మంచి మార్గదర్శక త్వం కోసం గురువులు, తల్లిదండ్రులను ఆశ్రయించాలన్నారు.ఏ సమస్య నుం చైనా బయటపడటానికి ఆధ్యాత్మిక గ్రంథాల పఠనం అలవాటుగా చేసుకోవా లన్నారు. భగవద్గీత, బైబిల్, ఖురాన్ ఏ గ్రంథమైన సమస్యల నుండి బయటప డి ఉన్నతమైన వ్యక్తిగా జీవించేందుకు ఉన్న స్థాయికి చేరుకునేందుకు దోహద పడతాయన్నారు. ఈ మూవీలో భగవ ద్గీత మన జీవితంలో ఎలా ఉపయోగప డుతుందో అద్భుతంగా చూపించారన్నా రు. నేను కూడా మీలాగే విద్యార్థి దశ నుండే వచ్చానన్నారు. కష్టపడి చదివి, ఒక లక్ష్యం కోసం కేంద్రీకృత కృషి చేస్తే విజయాన్ని సాధించగలరన్నారు. భవి ష్యత్తులో మీరు కూడా ఈ వేదికపై గౌరవ అతిథులుగా నిలుస్తారన్నారు. ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ కీలక మన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో పయనించాల న్నారు. స్మోకింగ్, డ్రింకింగ్, గంజాయి, తదితర డ్రగ్స్ వినియోగం, బెట్టింగ్ తదితర వాటికి దూరంగా ఉండాలన్నా రు. విద్యార్థి దశలో వాటికి దగ్గరైతే జీవితం నాశనం అవుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యా సంస్థల కరస్పాండెంట్ పివికే మణి కుమార్, ప్రిన్సిపాల్ ఎంవిఎస్ శర్మ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొని గీత ఈజ్ మై ఫ్రెండ్ షార్ట్ఫిల్మ్ ప్రదర్శన తిలకించి చప్పట్లతో హర్షం వ్యక్తం చేసి దర్శకులను నటులను అభినందించారు.

# జ్ఞాన ప్రబోధకుడు గురువే..




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఈ ప్రపంచంలో జ్ఞాన ప్రబోధకుడు చీక టిని తొలగించి వెలుగును నింపేవాడు ఒక్క గురువేనని బ్రహ్మ కుమారిస్ బొబ్బిలి శాఖ ఇన్ ఛార్జ్ బీకే రాజేశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక ఉపఖజానా కార్యాలయ ప్రాంగణంలో ఉప ఖాజానా ధికారి పి వి పద్మనాభం ఆధ్వర్యంలో మినిమం టైం స్కేల్ ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ వృత్తి లో ఉంటూ సుదీర్ఘ కాలంగా అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద,బడుగు, బలహీన వర్గాలు ప్రజల కు, అనారోగ్య పీడితులకు, కుటుంబ పోషణ లేని వారికి చేదోడుగా నిలుస్తు ఆపన్న హస్తం అందిస్తున్న కారుణ్య ఫౌండేషన్, రోటరీ సంస్థ చైర్మన్ జె సి రాజును ఘనంగా సత్కరించారు.పద్మనాభం మాట్లాడుతూ సమాజంలో గురువు స్థానం ఉన్నతం అని సమాజంలో గురు వు ప్రత్యేకమైన వ్యక్తని అన్నారు. గురు పూజోత్సవ దినాన్ని దివంగత రాష్ట్రప తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవల ను స్మరిస్తూ విద్యార్థులకు ఉత్తమ భోద నతో,జీవిత విలువలు నేర్పిస్తూ సామా జిక జె సి రాజు మాస్టారు సత్కరించుకోవటం ముదావహమన్నారు.అనంతరం బీకే రాజేశ్వరి మాట్లాడుతూ లౌకికమైన వి ద్యతో పాటు ఆధ్యాత్మిక విద్య మాన వుడికి అవసరం అన్నారు. ఆధ్యాత్మిక విద్య ద్వారా మానవ జీవితం సంతోష మయం అవుతుందన్నారు. జె సి రాజు మాట్లాడుతూ సమాజంలో ఒక మనిషి యొక్క ఉనికిని తెలియచేసేది సామా జిక సేవే నని ,సమాజానికి సేవచేయ టం ద్వారా మాత్రమే మానవ జీవితాని కి సార్ధకత ఏర్పడుతుందన్నారు.ఉపా ధ్యాయునిగా విధులను నిర్వహిస్తూ సమాజానికి సేవాలందించటం అదృ ష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్రహ్మ కుమారీస్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# బయో విలేజ్ మారాలి


సీతంపేట సెప్టెంబర్ 5(ఎల్లో సింగం)

ప్రతి గ్రామం బయో విలేజ్ గా మారాలని ప్రకృతి వ్యవసాయండిపిఎం శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలోని గొయిదిలో ప్రకృతివ్యవసాయం డిపిఎం శ్రావణ్ కుమార్ క్షేత్రస్థాయిలో శుక్రవారం సందర్శించారు.తోయక వరహాలమ్మ ఎన్పిఎం షాపును పరిశీలించారు. అనంతరం, సలహాలు,సూచనలు అందించారు. ఈ గ్రామం మొత్తం బయో గ్రామం చేయాలనిచెప్పారు. జామి గ్రామం లో జీడీ లో అంతర పంటలు పరిశీలించారు.అనంతరం దిబ్బగూడలో బంట్రోతు శ్రీను ఎటిఎం నమూనాను పరిశీలించారు.అలాగే అదే రైతు అరటిలో అంతర్ పంట పెసర, మినుములు, ముల్లంగి, బెండ,తోటకూర, గోంగూర, క్యారెట్ పంటలను పరిశీలించారు. రైతు 25 సెంట్లవిస్తీర్ణంలో వేసుకొన్న మారిసస్ క్యూ పైనాపిల్ పంటను పరిశీలించారు.రైతులతో ఐసిఆర్పిలతో సార్వత్రిక సూత్రాలు గురించి, ఎటిఎం, ఏ గ్రేడ్మోడల్స్, బయోవిలేజ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామం బయోవిలేజ్ మారాలని, బయోగ్రామాలుగా మారడానికి ప్రణాళికలు గూర్చివివరించారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎ ముసలయ్య, డివిజన్ ఇన్చార్జిలు,బాలు అంబోజీ, మండల ఇన్చార్జ్ సత్యనారాయణ, యూనిట్ ఇన్చార్జిలు నరేష్ ధర్మ, రమేష్, కేశవ్ ఐసిఆర్పీలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను తిట్టినా,బెదిరించినా 50వేల జరిమానా,

## ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష : సుప్రీం తీర్పు





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులు, పాత్రికేయులను బెదిరించినా, తిట్టినా లేదా కొట్టిన 50 వేల జరిమానా లేదా ఐదేళ్లు కఠిన కారాగార శిక్షకు అర్హుల వుతారని దేశ అత్యున్నత న్యాయస్థా నం తీర్పునిచ్చింది.ఐదేళ_ కఠిన కారాగార శిక్షకు అర్హుల వుతారని దేశ అత్యున్నత న్యాయస్థా నం తీర్పునిచ్చింది. ఈ మేరకు ఓ కేసు విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.ఈ తీర్పు తో పలువురు జర్నలిస్టులు తమ వృత్తి పరంగా ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాల నేతలు, సీనియర్ జర్నలిస్టులు జర్నలిస్టు సంఘాల నేతలు, సీనియర్ జర్నలిస్టులు తీర్పు ను ఆహ్వానిస్తున్నారు. . అలాగే రాజకీయ నాయకుల నుంచి ఒకింత రక్షణ ఉం టుందని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# అంచనాలకు మించి సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ

- **మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే దగ్గుపాటి, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు**
- **పార్టీ నేతలతో సమావేశం.. సభా స్థలాన్ని పరిశీలించిన నాయకులు**
- **ఒక్క అనంతపురం నుంచి లక్ష మంది హాజరవుతారు.. దగ్గుపాటి**
- **వైసీపీ నాయకులు కళ్లు ఉండి చూడలేని కబోదులు.. మంత్రి కొల్లు రవీంద్ర**
- **మా పై విమర్శలు చేస్తున్న వారికి ఈ సభ సమాధానం ఇస్తుంది**
- **మాపై విమర్శలు చేసే వారి నోళ్లు మూతపడేలా జనం వస్తారు.. గన్ని వీరాంజనేయులు**

అనంతపురం(ఎల్లో సింగం)

అనంతపురం నగరంలో నిర్వహించబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ అంచనాలకు మించి ఉంటుందని.. మంత్రి కొల్లు రవీంద్ర, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. సూపర్ హిట్ సభకు సంబంధించి నగరంలోని మారుతీ నగర్ లో ఉన్న సాయిబాబా కళ్యాణమండపంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ నియోజకవర్గానికి చెందిన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, అప్కాబ్ చైర్మెన్ గన్ని వీరాంజనేయులు, కర్నూల్ అర్బన్ అథారిటీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఆర్టీసీ జోనల్ చైర్మెన్ పూల నాగరాజు ఈ సమావేశానికి హాజరై నాయకులకు, కార్యకర్తలకు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కూటమి పార్టీ నాయకులతో కలిసి సభా స్థలాన్ని పరిశీలించారు. హిందూపురం ఎంపీ బికే పార్థసారథి, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, కూటమి నాయకులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఇంత పెద్ద కార్యక్రమాన్ని అనంతపురంలో నిర్వహించే అవకాశం ఇచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్త మీద ఉందన్నారు. నగరంలో మొత్తం 12 క్లస్టర్లు 59 యూనిట్లు, 279 మంది బూత్ ఇన్చార్జీలు ఉన్నారని.. వీరంతా బాధ్యత తీసుకుంటే లక్ష మంది రావడం అనేది చాలా చిన్న విషయం అన్నారు. అనంతపురం జిల్లా పై ముఖ్యమంత్రి చంద్రబాబుకు చాలా నమ్మకం ఉందని... పార్టీకి ఇక్కడ ప్రజలు ఎంతో సహకరించారన్నారు. అందుకే 14 నియోజకవర్గాల్లోనూ విజయం సాధించామన్నారు. మూడున్నర లక్షల మంది ఈ సభకు హాజరవుతారని.. ఇందులో లక్ష మందికి పైగా అనంతపురం నుంచి వస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రజలు మాపై నమ్మకంతో 94% మ్యాండేట్ తో గెలిపించారన్నారు. 164 మంది ఎమ్మెల్యేలు గెలవడం అన్నది దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. ఐదేళ్లపాటు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు, 11 లక్షల కోట్లు అప్పులు, ప్రభుత్వ ఆస్తులు అమ్మి, తాకట్టు పెట్టిన వైసీపీకి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా ప్రజలు మాకు తీర్పునిచ్చారన్నారు. అందుకే ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. హంద్రీనీవా నీరు కుప్పానికి తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. హామీల అమలుపై ఆనందాన్ని ప్రజలతో పంచుకోవడానికి అనంతపురం నగరంలో ఈ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో పాటు కూటమి పార్టీల ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు



అంతా హాజరవుతారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో తాము అనుకున్న దానికన్నా ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉందన్నారు. సుమారు లక్షల మందికి పైగా వచ్చే అవకాశం ఉందన్నారు. అర్బన్ నియోజకవర్గంలో తాము అనుకున్న దానికన్నా ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉందన్నారు. సుమారు లక్షల మందికి పైగా వచ్చే అవకాశం ఉందన్నారు.ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలే చెబుతున్నారని.. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న రహదారులన్నీ మరమ్మతులు చేశామని, కొత్త రోడ్లు వేస్తున్నామన్నారు. రాయలసీమలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తున్నామని పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తున్నట్లు చెప్పారు. మద్యం కేసులో అన్ని చట్ట ప్రకారం జరుగుతున్నాయని...ఇందులో అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కొన్ని బ్రాండ్లు మాత్రమే విక్రయాలు చేసి.. ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడారన్నారు. బార్లకు ఎక్కువ ధరలు పెట్టడం అన్నది జగన్మోహన్ రెడ్డి పాపమేనన్నారు. మద్యం షాపులను కూడా తాకట్టు పెట్టడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందన్నారు. కొందరు రోడ్లపై తాగుతున్నారనే ఉద్దేశంతోనే.. పర్మిట్ రూములు అనుమతించామన్నారు. మెడికల్ కళాశాల ప్రైవేటు పరం చేస్తున్నారన్న దాంట్లో వాస్తవం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వీటి ద్వారా దోచుకోవాలని చూశారని.. ఇప్పుడు మేనేజ్మెంట్ వారి ఇచ్చిన నిబంధనల ప్రకారం అన్నీ ఉంటాయన్నారు. ఆప్కాబ్ చైర్మన్ వీరాంజనేయులు మాట్లాడుతూ.. ఇటీవల కడపలో మహానాడు కార్యక్రమాన్ని రాయలసీమ ప్రజలు విజయవంతం చేశారని..ఇప్పుడు అనంతపురంలో సూపర్ హిట్ పథకాన్ని సభను సూపర్ సక్సెస్ చేస్తారన్నారు. ప్రతిపక్ష హోదా లేకుండా ప్రతిపక్ష నేతగా చెప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డి కళ్లు బైర్లు కమ్మే విధంగా ఈ సభ ఉంటుందన్నారు. అర్బన్ నియోజకవర్గంలో పదివేల మంది కేఎస్ఎస్ లో ఉన్నారని.. వీరందరు బాధ్యత తీసుకుంటే లక్ష మంది పైగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఇందులో మహిళలు ఎక్కువగా ఈ సభకు రావాలని ఉత్సాహం చూపిస్తున్నారన్నారు. వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారానికి తెరదించే విధంగా ఈ సభ ఉంటుందన్నారు. విమర్శలు చేసిన ప్రతి నోరు మూతపడేలా జనం తరలి వస్తారని వీరాంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జె ఎల్ మురళీధర్, రాయల్ మురళి, రామలింగ రెడ్డి, ఆలం నరసనాయుడు, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కొండన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎంత గొప్పవాడైనా.. ఒక ఉపాధ్యాయుడికి విద్యార్థే

- **ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి**
- **ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం**
- **కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, డీఈఓ, ఇతర ఉన్నతాధికారులు**
- **త్వరలోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**




అనంతపురం (ఎల్లో సింగం)

ఎంత గొప్ప వారైనా ఒక ఉపాధ్యాయుడికి.. వారు ఒకప్పుడు విద్యార్థేనని.. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆర్ట్స్ కళాశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ, ఇతర ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నాకు చదువు చెప్పిన గురువులను ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. జీవితంలో కలెక్టర్ అయినా, ఎమ్మెల్యే అయినా, ముఖ్యమంత్రి అయినా సరే వారు ఒక ఉపాధ్యాయుడికి విద్యార్థేనన్నారు. ఎవరైనా సరే ప్రపంచంలో చేతులెత్తి నమస్కరించేది ఒక ఉపాధ్యాయుడికి మాత్రమే అన్నారు. జిల్లాలో 80 మందికి పైగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కి గురువులంటే ఎనలేని గౌరవం అని అందుకే వారి గురువులను విజయవాడకు పిలిపించి ఘనంగా సన్మానం చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పాఠశాలల్లో సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనం అందిస్తున్నట్లు తెలిపారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా పాఠశాలల్లో సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతపురం నగరంలో 30 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న పాఠశాలలను అప్ గ్రేడ్ చేశామన్నారు. మొత్తం ఐదు పాఠశాలల్లో 88 మంది ఉపాధ్యాయులు అదనంగా వచ్చేలా చూసామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని.. ఆర్థికపరమైన అంశాల మీద త్వరలోనే ఒక నిర్ణయం ఉంటుందని దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, కొండన్న, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.





పెడన (ఎల్లో సింగం)

పెడన పట్టణంలో పైడమ్మ తల్లి ఆలయ సన్నిధిలో కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన మా మిత్రుడు కృష్ణార్జున రావు గారిని పెడన హైస్కూల్ 1989 -90వ సంవత్సర బ్యాచ్ మేట్స్ అందరూ కలిసి ఘనంగా సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న నా మిత్రులు నీటి సంఘం అధ్యక్షులు కమ్మగంటి వెంకటేశ్వరరావు (బాబు ) నీటి సంఘం ఉపాధ్యక్షులు బరుదు ప్రకాష్ రావు, పిచ్చుక వెంకటేశ్వరరావు, రాయపు రెడ్డి నరసారావు,పిండి శ్రీనివాసరావు, వేముల గోపాలకృష్ణ, పిచ్చుక కోటయ్య,సమ్మ భీమయ్య, షేక్ ఫరీద్ ఉన్నిసా, జక్కుల చిదంబరం ,గుప్తా గారు, ఖాన్ భాషా గారు వీరందరూ కూడా కులమతాలకు అతీతంగా కృష్ణార్జున రావు గారిని అభిమానంతో మిత్రుల బృందం సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా గూడవల్లి కృష్ణార్జున రావు గారు మాట్లాడుతూ తనకు ఈ అవకాశాన్ని ఇచ్చిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారికి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకాలమ్మ గారికి కృతజ్ఞత తెలియజేయడం జరిగినది, అదేవిధంగా తన సహచర బీసీ సహోదరులకు బిసి నాయకులకు ధన్యవాదాలు తెలపడం జరిగినది

# ప్రజా దర్బార్ నిర్వహించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

- చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా దర్బార్ నిర్వహించారు.
- ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతర కృషి చేస్తా.
- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే .సమస్యల రహితంగా చంద్రగిరి నియోజకవర్గంముగా తీర్చిదిద్దుతాం
-పార్టీలకు అతీతంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరణ
-ప్రతి శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.



**తిరుపతి, రూరల్, సెప్టెంబర్ 5(ఎల్లో సింగం)** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తునట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆరు మండలాల నుంచి వచ్చిన ప్రజలు నుండి అర్జీలు స్వీకరించి ఎదుర్కొంటున్న సమస్యను విన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందించారుప్రజలు నుండి అర్జీలు స్వీకరించి ఎదుర్కొంటున్న సమస్యను విన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు.చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి సోమవారం నిర్వహించి ప్రజా వేదిక అధికారులు చేపట్టే సమస్యల పరిష్కార వేదికకు అనుగుణంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన వారి సమస్యను విన్న ఎమ్మెల్యే పులివర్తి నాని. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపిన ఎమ్మెల్యే .ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని అన్ని మండలాల కూటమి పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

### గురుపూజోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట,జలుమూరు (ఎల్లో సింగం** నరసన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మరియు జలుమూరు AVK ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవ వేడుకల్లో పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే శ్రీ బగ్గు రమణమూర్తి గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రేపటి పౌరులను ఉన్నత పౌరులుగా తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదే అని, సమాజంలో ఉత్తమ స్థానం ఉపాధ్యాయులదే అని మన భవిష్యత్తుకు పునాది వేసేది మన గురువులుదేని, భవితకు బంగారం బాటలు వేసే మహొన్నతు వ్యక్తి ఉపాధ్యాయులు అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారు సమూల మార్పులు తెచ్చి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని కొనియాడారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు చిరు సత్కారాలు చేసి మెమొంటో ను అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు రోణంకి కృష్ణన్నాయుడు గారు , దామోదర నరసింహులు మార్కెట్ కమిటీ చైర్మన్ పాగోటి ఉమామహేశ్వరి శిమ్మ చంద్రశేఖర్ జామి వెంకట్రావు గుద్దు చిట్టిబాబు ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు గారు, కింజరాపు రామారావు గారు, బోయిన సతీష్ కుమార్ గారు, పీస కృష్ణ గారు,బెవర రాము గారు, దుంగ స్వామిబాబు గారు, వెలమల చంద్రభూషణ్ గారు, పంచిరెడ్డి రామచందర్రావు గారు బగ్గు గోవిందరావు గారు ,తర్ర బలరాం గారు,మండల పార్టీ నాయకులు,తాశీల్దార్ గారు,MDO, MEO»S గారు, ఉపాధ్యాయులు, సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రెడాయ్ ఎక్స్ పో ను ప్రజలు సద్వినియోగం చేసుకోండి..

- నిర్మాణ రంగంలో తిరుపతి నగరం ముందుంది..
- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**తిరుపతి (ఎల్లో సింగం** తిరుపతి నగరంలోని శ్రీ కన్వెన్షన్ హాల్ నందు మూడు రోజులపాటు జరిగే క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్ పో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్,టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. నిర్వాహకులు తుడా చైర్మన్ ఘనంగా స్వాగతించారు.ముందుగా వివిధ కంపెనీల స్టాల్స్ ను పరిశీలించారు. అనంతరం క్రెడాయ్ ప్రతినిధులు కూడా చైర్మన్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దిన దినాభివృద్ధి చెందుతున్న తిరుపతి నగరంలో నిర్మాణరంగం సరవెగంగా ముందుకెళుతోందని పేర్కొన్నారు. ఇప్పటికె తిరుపతిలో జాతీయ అంతర్జాతీయ స్టార్ హెూటల్స్ ఉన్నాయని మరికొన్ని హెూటల్ కూడా త్వరలో వస్తున్నాయని తెలియజేశారు. అదేవిధంగా జాతీయ అంతర్జాతీయ ప్రాజెక్టులు కంపెనీలు కూడా తిరుపతి చుట్టుపక్కల ఏర్పడుతున్నాయని వివరించారు. ఇందుకు అనుగుణంగా పేరు పొందిన నిర్మాణరంగ సంస్థలు కూడా తిరుపతికి విచ్చేయడం సంతోషంగా ఉందన్నారు. ఏళ్ల తరబడి పరిష్కారం కానీ శెట్టిపల్లి భూమలను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సహకారంతో మంత్రివర్గ సమావేశంలో ప్రవేశపెట్టి పరిష్కరించడం జరిగిందన్నారు. స్వర్ణముఖి నది ప్రక్షాళన సైతం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తనకు అప్పగించారని త్వరలో ముక్కోటి నుంచి శ్రీకాళహస్తి వరకు స్వర్ణముఖి నది ప్రక్షాళనను ఆపరేషన్ స్వర్ణ పేరుతో ప్రారంభమవుతుందని వివరించారు. తుడా తరపున గవర్నమెంట్ తరపున క్రెడాయ్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.




## విఘ్నేశ్వరుని ఆశీస్సలతో ప్రజలందరికీ శుభం కలగాలి :కేశినేని వెంకట్



**విజయవాడ, (ఎల్లో సింగం** మొఘల్ రాజపురం 7వ డివిజన్ లోని సి.ఆర్ నగర్ లో సిద్ధి వినాయక ఫ్రెండ్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చవితి పందిరిలోని వినాయకుడ్ని శుక్రవారం కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. గణేష్ చతుర్థి సందర్భంగా ఈ తొమ్మిది రోజులు నిర్వహించే ఉత్సవాలు చిన్నారుల్లో భక్తి భావం పెంచుతుందన్నారు. ఆ వినాయకుడి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా వుండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందం వుండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కర్రి రాజేష్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.ఎస్.ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్, టిడిపి నాయకులు వడ్లమూడి వంశీ, అల్లాడ విజయ, అరాద్యుల రాజేష్, కొత్త శివ లక్ష్మీ, జనసేన నాయకులు సాదిరెడ్డి శ్రీను లతో తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానాలు మంచి సాంప్రదాయానికి ప్రతీక

### -వినాయక చవితి పందిర్లలో అన్నదాన కార్యక్రమాలు

### ప్రారంభించిన కేశినేని వెంకట్, గద్దె క్రాంతి



**విజయవాడ,(ఎల్లో సింగం** పండుగల సందర్భంలో అన్నదానాలు చేయడం తెలుగు సమాజంలో ఒక గొప్ప సాంప్రదాయమని టీడీపీ యువ నాయకులు కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ , గద్దె క్రాంతి లు పేర్కొన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చడం దేవుడు కూడా మనపై కరుణ చూపుతాడని వారు అన్నారు. శుక్రవారం ఉదయం 19వ డివిజన్ లబ్బీపేట నందమూరి వారి వీధిలో బొజ్జగణపతి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిరిలో టీడీపీ యువ నాయకులు కేశినేని వెంకట్, గద్దె క్రాంతి కుమార్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, సీఐ నాగరాజులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరికి కమిటీ సభ్యులు శాలువాలు అనంతరం యువనాయకులు అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు.19వ డివిజన్ ప్రెసిడెంట్ భాగం సాయిప్రసాద్, 7వ డివిజన్ ప్రెసిడెంట్ పటమట సతీష్, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్, కంచర్ల శ్రీనివాస్, పిడతల కోటేశ్వరరావు, కొండా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవంలో మంత్రిగుమ్మిడి సంధ్యా రాణి



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
పార్వతీపురంలో వైద్య కళాశాలను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం అంగీకారం తెలియజేసిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి తెలిపారు. కురుపాం ఇంజనీరింగ్ కాలేజీని పూర్తి చేయుటకు ముఖ్య మంత్రి చర్యలు చేపట్టారని ఆమె చెప్పారు. ఉపాధ్యాయ దినోత్సవం స్థానిక లయన్స్ క్లబ్ లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో గొప్ప సంతృప్తి వస్తుందన్నారు. చిన్నారులను బంగారు ముద్దగా తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులే అన్నారు. గురువులు చూపిన మార్గంలో విద్యార్థులు ఉంటారని ఆమె చెప్పారు. పిల్లల్లో ఫోన్, ఇతర యాంత్రిక పరికరాల వినియోగం అవసరానికి మించి ఉండకుండా చూడాలని ఆమె కోరారు. పాఠాలతో పాటు విలువలు నేర్పించాలని ఆమె సూచించారు. రక్త సంబంధాలు, అనురాగాలు బోధించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. “డ్రగ్స్ వద్దు బ్రో” శీర్షికన ప్రచారం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. విద్యార్థులను మంచి మార్గంలో పెట్టుటకు, కాపాడుటకు బాధ్యత తీసుకోవాలని కోరారు. మెగా డిఎస్సీ ద్వారా కొత్త ఉపాధ్యాయులు వస్తున్నారని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉత్తమ ఉపాధ్యాయులు కావాలని ఆకాక్షించారు. విద్యార్థులకు మంచి అలవాట్లు నేర్పించాలని, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉంచాలని కోరారు.పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గొప్పదన్నారు. బ్రతుకు విలువ, మెతుకు విలువ నేర్పినవారు నా గురువులు అన్నారు. “మా జీవిత శిల్పులు మీరు” అన్నారు. విద్యా శాఖ మంత్రి రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పదవ తరగతిలో ప్రథమ స్థానంలో ఉంచినందుకు అభినందించారు. జాతీయ స్థాయిలో సర్వేలో కనీస అభ్యసన స్థాయిలో పదవ స్థానంలో ఉన్నామని ఆయన చెప్పారు. ఉపాధ్యాయుడు అదృశ్య శక్తిగా ఉంటారని ఆయన తెలిపారు. గురువు తయారు చేసిన శిష్యులు సమాజానికి మార్గదర్శిగా, ఆదర్శప్రాయుడుగా, వివిధ గురువు తయారు చేసిన శిష్యులు సమాజానికి మార్గదర్శిగా, ఆదర్శప్రాయుడుగా, వివిధ హోదాల్లో ఉంటారని ఆయన చెప్పారు. జిల్లా విద్యా శాఖ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులను దత్తత తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో రూపొందించిన “బాల వెలుగు” మాస పత్రికను మంత్రి, అతిథులు ఆవిష్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయులను జ్ఞాపిక, దుశ్శాలువతో సత్కరించారు. వివిధ పాఠశాలలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను మంత్రి పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ ల బోర్డు డైరెక్టర్లు గొట్టాపు వెంకట నాయుడు, రామ కృష్ణ, సర్వ శిక్షా అభియాన్ ఏ.పి.సి టి.తేజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో గురువు స్థానమే అత్యున్నతం

**- కావలి జడ్పీ హైస్కూల్ కు పూర్వ వైభవాన్ని తీసుకొని వస్తాము**
**- ప్రతి యేటా నియోజకవర్గ స్థాయిలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిద్దాముు**
**- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**

**కావలి, ఎల్లో సింగం**
తల్లి జన్మనిస్తే, తండ్రి నడక నేర్పితే, జీవితాన్ని తీర్చిదిద్దేది గురువేనని, ఈ సృష్టిలో గురువు స్థానమే అత్యున్నతమని, గురువుని పూజించడం అనేది ముల్లోకాల పూజతో సమానమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి ఉపాధ్యాయుల ప్రాధాన్యతను వివరిస్తూ విశేషంగా మాట్లాడారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయుడు ఏ స్థాయికి ఎదగగలడో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం తార్కాణమన్నారు. ఆయన ఉపాధ్యాయ వృత్తి నుంచి ప్రారంభించి ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవులను అలంకరించారన్నారు. అందుకే 1962 నుంచి ఆయన జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నా మని ఎమ్మెల్యే అన్నారు. తాను కూడా ఉపాధ్యాయ వృత్తితోనే జీవితాన్ని ప్రారంభించానని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. కావలి జె.బి. కాలేజీలో లెక్చరర్‌గా పనిచేసిన రోజులు మరువలేనివన్నారు. విద్యార్థుల మనసులను గెలుచుకోవడానికి ఉపాధ్యాయుని వాక్చాతుర్యం, ప్రవర్తన, క్రమశిక్షణ, నవ్వు అన్నీ కలగలవాలని, అప్పుడు మాత్రమే ఆయన బోధించిన పాఠాలు విద్యార్థుల హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు. కావలి జడ్పీ హై స్కూల్‌కి దాదాపు 100 సంవత్సరాల చరిత్ర ఉందని, దానిని మోడల్ స్కూల్‌గా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్‌తో చర్చించి, నిధులను సమీకరించే ప్రక్రియలో ఉన్నామని చెప్పారు. గర్ల్స్ హై స్కూల్, బాయ్స్ హై స్కూల్‌లో చెరో 1200 మంది విద్యార్థులు చదువుకునే విధంగా తరగతి గదులు, ఆధునిక సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే దాతల సహకారంతో నిధుల సమీకరణకు చర్యలు ప్రారంభించామని వివరించారు. ఉపాధ్యాయులు లక్షలాది మంది జీవితాలను తీర్చిదిద్దగలరని, చెడిపోయే వ్యక్తిని సక్రమ మార్గంలో నడిపించేది గురువేనని, అందుకే ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యున్నతమైనదని అన్నారు. రాబోయే రోజుల్లో విద్యా విధానంలో మరిన్ని మార్పులు తీసుకొచ్చే కృషి రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గ స్థాయిలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ఉపాధ్యాయుల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచిస్తూ, వాటికి అయ్యే ఖర్చు మొత్తాన్ని తానే భరించేందుకు సిద్ధమని ఎమ్మెల్యే ప్రకటించారు. గురుదక్షిణగా ఇది నా కర్తవ్యమని భావిస్తున్నాని, మీ అందరితో కలిసి విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.



ఎమ్మెల్యేగా కాదు, గురువు గా మీ వెనక నడవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు.. ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య, వెంకట సుబ్బయ్య, కావలి ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, ఎంపీడివో శ్రీదేవి, టిటిపి కావలి పట్టణ టీడీపీ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు టిటిపి కావలి పట్టణ టీడీపీ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, పొట్లూరు శ్రీనివాసులు, కండ్లకుంట మధుబాబు నాయుడు, నాయుడు రాంప్రసాద్, టీచర్స్ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# కష్టపడి పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుంది

**- కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మేన్ గా బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి నియామకం.**
**- ఎమ్మెల్యే ప్రశాంతమ్మ నివాసంలో బెజవాడ అభిమానుల సంబరాలు.**
**- బెజవాడ వంశీకృష్ణా రెడ్డికి కోవూరు నియోజకవర్గ టిడిపి నాయకుల అభినందనలు.**
**- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన బెజవాడ వంశీకృష్ణా రెడ్డి.**

**కోవూరు ఎల్లో సింగం**
కోవూరు నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మేన్ గా విడవలూరు మండలానికి చెందిన బెజవాడ వంశీకృష్ణా రెడ్డి గారి నియామిస్తూ రాష్ట ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి గారు కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మేన్ గా నియమితులైన సందర్భంగా నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారి నివాసంలో కోవూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు బెజవాడ వంశీ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు. బెజవాడ వంశీ కృష్ణా రెడ్డికి ఎఎంసి పదవి వరించిన నేపథ్యంలో పెద్ద సంఖ్యలో నెల్లూరులోని వేమిరెడ్డి నివాసానికి చేరుకున్న విడవలూరు మండల టీడీపీ నాయకులు బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ కోసం బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి పడ్డ కష్టం పార్టీ గుర్తించింద నన్నారు. కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మేన్ గా రైతులతో మమేకమై వారికి అండగా వుండాలని ఎఎంసి వంశీరెడ్డిని గారికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు హితవు పలికారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి కృషి ఫలితంగానే తనకు ఎఎంసి పదవి



వరించిందని నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆశించినట్లు పదవికి వన్నె తెస్తానన్నారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లకు ఎఎంసి చైర్మేన్ బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలియ చేశారు. తనకు అభినందనలు తెలిపిన కోవూరు నియోజకవర్గ టిడిపి కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియచేసారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in